




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 313 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 19 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :313 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 19 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## రాష్ట్రానికి ఏం కావాలో పార్లమెంటు ద్వారా
# కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి
## టీడీపీ ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం



- రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయాలని పిలుపు
- రాష్ట్ర ప్రాజెక్టులపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచన
- పార్లమెంటు సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీలకు నిర్దేశం

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారా లోకేశ్, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్ధతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మోదీ చేసిన మంచి పనులను సభలో ప్రస్తావించాలి**

"పార్లమెంట్‌లో మన ఎంపీల పని తీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారు. పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్ల వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి" అని సీఎం సూచించారు.

**రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి**

"ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి... రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే 'నరేగా'కు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను

వివరాలు 2లో..

## మామిడి రైతులకు చంద్రబాబు తీపి కబురు



- ఇచ్చిన మాట నిలుపుకున్న సీఎం చంద్రబాబు
- మార్కెటింగ్ సమస్యలతో సతమవుతున్న మామిడి రైతులకు ఊరట
- నిధులను తోతాపురి మామిడి కొనుగోళ్లకు ఉపయోగించనున్న వైనం

**పెన్ పవర్ డెస్క్:**చిత్తూరు జిల్లా మామిడి రైతులకు శుభవార్త! ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మామిడి రైతుల కోసం రూ. 260 కోట్ల నిధులను విడుదల చేసింది. మార్కెటింగ్ సమస్యలతో సతమతమవుతున్న రైతులకు ఈ నిర్ణయం ఎంతో ఊరట కలిగించనుంది.ఈ నిధులను తోతాపురి మామిడి కొనుగోలు కోసం వినియోగిస్తారు. రోజుకు రూ.4 సబ్సిడీతో 6.5 లక్షల టన్నుల మామిడిని కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సబ్సిడీ మొత్తం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు తమ ఖాతాలను తనిఖీ చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా కోరుతోంది. ఈ రూ.260 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐఎస్) విధానం కింద పూర్తి సహాయం అందించాలని కేంద్రాన్ని కోరినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ చేసిన విజ్ఞప్తి మేరకు, కొనుగోళ్లు ఆగస్టు వరకు కొనసాగనున్నాయి. ప్రాసెసర్లు మామిడికి కిలోకు రూ.8 నుంచి రూ.12 చొప్పున మద్దతు ధర ఇవ్వాలని కూడా ప్రభుత్వం కోరింది.

వివరాలు 2లో..

### టీడీపీకి అశోక్ గజపతిరాజు
## రాజీనామా

- ఇటీవల అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియామకం
- టీడీపీ ప్రాథమిక సభ్యతం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా
- దివంగత సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో కొనసాగిన సీనియర్ నేత
- విజయనగరం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం
- కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు



పెన్ పవర్ డెస్క్:టీడీపీకి కేంద్ర మాజీ మంత్రి, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు రాజీనా మా చేశారు.

వివరాలు 2లో..

### నాపై నీచమైన వ్యాఖ్యలు
## చేసిన భానుపై చర్యలు తీసుకోండి

- రూ. 2 వేలు ఇస్తే ఏమైనా చేసేదని భాను అన్నారన్న రోజా
- వ్యాంప్ కు ఎక్కువ అని నీచంగా మాట్లాడారని ఆవేదన
- చర్యలు తీసుకోవాలంటూ మహిళా కమిషన్ కు ఫిర్యాదు



పెన్ పవర్ డెస్క్:నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ పై మాజీ మంత్రి రోజా జాతీయ మహిళా కమిషన్ కు, ఏపీ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. రూ. 2 వేలు ఇస్తే రోజా ఏ పనైనా చేసేదని... అలాంటి రోజా ఇప్పుడు రూ. 2 వేల కోట్లు సంపాదించిందని తన గురించి భాను ప్రకాశ్ చులకనగా మాట్లాడారని

వివరాలు 2లో..

## తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయింది

- తెలుగు రాష్ట్రాల సీఎంలతో కేంద్ర ప్రభుత్వ సమావేశాన్ని స్వాగతిస్తున్నామన్న నారాయణ
- తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడం లేదని వ్యాఖ్య
- బనకచర్లపై తొలుత మాట్లాడింది తానేనన్న నారాయణ



పెన్ పవర్ డెస్క్:ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి సమ స్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావే శాన్ని

వివరాలు 2లో..

### ఇది రూ. 3,200 కోట్ల స్కామ్ మాత్రమే కాదు...
## 30 వేల ప్రాణాలు బలిగొన్న స్కామ్

- ఏపీ లిక్కర్ స్కామ్ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందన్న సోమిరెడ్డి
- లిక్కర్ స్కామ్ పై ఈడీ విచారణ జరిపాలని డిమాండ్
- ఆర్థిక ఉగ్రవాదులపై మోదీ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ అంత ర్జాతీయ స్థాయికి వెళ్లిందని టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఇది కేవలం రూ. 3,200 కోట్ల స్కామ్ కాదని... 30 వేల మంది ప్రాణాలు బలిగొన్న స్కామ్ అని చెప్పా రు. ఈ స్కామ్ ను దేశ సరిహద్దులు దాటించిన వైసీపీ నేతలకు స్వర్ణ పతకాలు ఇవ్వాలని అన్నారు.

వివరాలు 2లో..

## చంద్రబాబు చేస్తున్న ద్రోహం గురించి ప్రజలు ఆలోచించాలి

- ప్రజలను మభ్యపెడుతూ చంద్రబాబు లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారన్న శ్రీకాంత్ రెడ్డి
- వ్యవసాయం దండగ అన్నారని విమర్శ
- 16 ఏళ్లు సీఎంగా ఉండి ఏం సాధించారో చెప్పాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:16 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. చంద్రబాబు ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా ప్రారంభించలేదని, పూర్తి చేయలేదని విమర్శించారు. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబు అని ఎద్దేవా చేశారు.



వివరాలు 2లో..

## నా నియోజకవర్గంలో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోంది

- ఉప్పాడను చాలాకాలంగా వేధిస్తున్న తీర ప్రాంత కోత సమస్య
- రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు
- ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

పెన్ పవర్ డెస్క్:పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు. "గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్‌డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి,

వివరాలు 2లో..



### అనుకున్న సమయం కంటే ముందే
## భారత సైన్యానికి ఏకే-203 తుపాకులు

- భారత అమ్ములపొదిలో అత్యాధునిక తుపాకులు
- భారత్, రష్యా సంయుక్త భాగస్వామ్యంలో ఏకే-203 తుపాకుల తయారీ
- 2032 నాటికి 6 లక్షల రైఫిళ్ల తయారీ
- 22 నెలల ముందే టార్గెట్ పూర్తయ్యే అవకాశం

వివరాలు 2లో..



## జగన్ విషం చిమ్ముతున్నారు



- తమిళనాడులో రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసి పని చేస్తాయన్న పార్థసారథి
- ఏపీలో స్వార్థపూరిత ప్రతిపక్షం ఉందని విమర్శ
- జగన్ బాధ్యత గల నాయకుడిగా వ్యవహరించాలని హితవు

వివరాలు 2లో..

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?



పెన్ పవర్ డెస్క్:చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.... ఇద్దరూ కూర్చొని ఇరు రాష్ట్రాల సమస్యలపై చర్చించుకుంటే తప్పేముందని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ది ఫామ్ హౌస్ పాలన అని.... రేవంత్ రెడ్డిది ప్రజాపాలన అని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసమే రేవంత్ రెడ్డి, మంత్రులు ఢిల్లీకి వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు, రేవంత్ ఢిల్లీలో ఏం మాట్లాడుకున్నారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా? కళ్లు దొబ్బాయా? అని ప్రశ్నించారు. బావబామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పట్ల బీఆర్ఎస్ నేతలకు బాధ్యత లేదని విమర్శించారు. మీరు ఫాంహౌస్ లోనే ఉంటున్నారని...

వివరాలు 2లో..

- చంద్రబాబు, రేవంత్ రెండు రాష్ట్రాలు ముఖ్యమంత్రులన్న జగ్గారెడ్డి
- ఇద్దరూ ఢిల్లీలో ఏం మాట్లాడారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా అని ప్రశ్న
- మమ్మల్ని కూడా ఫామ్ హౌస్ లో పడుకోమంటారా అని ఎద్దేవా

## ఎడిటర్ వ్యూ

# ప్లాన్ మార్చిన పవన్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ తనకు కేటాయించిన శాఖపై దృష్టి పెట్టిన పవన్ కల్యాణ్ ఇక పార్టీపై కూడా ఫోకస్ పెట్టాలని నిర్ణయించారు. పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ కల్యాణ్ అడుగులు ఇకపై ఉండనున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. అయితే వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే జనసేన శ్రేణులను సిద్ధం చేసేందుకు జనసేనాని సిద్ధమవుతున్నట్లు సిద్ధమవుతుంది. ఇప్పటివరకూ గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ లపై పూర్తి స్థాయి పట్టు సాధించిన పవన్ కల్యాణ్ ఇక పార్టీని కూడా బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

**షూటింగ్ లు కూడా పూర్తి కావడంతో...**

పవన్ కల్యాణ్ ఎన్నికలకు ముందు నుంచి అగ్రిమెంట్లు చేసుకున్న సినిమాల షూటింగ్ లు కూడా దాదాపుగా పూర్తి కావచ్చాయి. వచ్చే నెలలో సినిమాల నుంచి కూడా పవన్ ఫ్రీ అవుతారు. దీంతో ఆయన ఇక పార్టీపై దృష్టి పెట్టి అత్యధిక నియోజకవర్గాల్లో ఒంటరిగా బలం పెంచుకుందామని డిసైడ్ అయ్యారు. కూటమిలో ఉంటూనే పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి 175 నియోజకవర్గాల నుంచి 225 నియోజకవర్గాలకు పెరుగుతుండటంతో జనసేన పొత్తులో భాగంగా పోటీ చేసే స్థానాల సంఖ్య కూడా పెరుగుతుంది. కనీసం ఈసారి అరవై స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది.

**సెప్టంబరు నెల నుంచి...**

ఇందుకోసం సెప్టంబరు నెల నుంచి పార్టీ పై ఫోకస్ పెట్టాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం గెలిచిన 21 నియోజకవర్గాలతో పాటు మరో అరవై నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించకుండా సర్వే ద్వారా ఎంపిక చేసిన కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఇన్ ఛార్జులను నియమించి అక్కడ పార్టీని బలోపతేం చేసి, శ్రేణులతో తరచూ సమావేశాలు నిర్వహించాలని పార్టీ శక్తిని మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. జనసేన పార్టీని విస్తృతం చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీని అధికారంలోకి రానివ్వకుండా చేసేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు జనసేనాని.

**అరవై నియోజకవర్గాల్లో...**

అరవై నియోజకవర్గాల్లో ఇప్పటికే పవన్ కల్యాణ్ సర్వే చేయించినట్లు తెలిసింది. అందులో యాభై నియోజకవర్గాల్లో జనసేన బలంగా ఉన్నట్లు తేలింది. ఆ యాభై నియోజకవర్గాల్లో కొంచెం కష్టపడితే ఖచ్చితంగా గెలవవచ్చన్న భావనతో పవన్ కల్యాణ్ ఉన్నారు. అక్కడ సామాజికవర్గంతో పాటు యువత, అభిమానుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో పాటు టీడీపీ, బీజేపీ కలిస్తే తమ గెలుపు ఖాయమని నమ్ముతున్నా. అందుకే టీడీపీ తరహాలోనే వచ్చే సెప్టంబరు నెల నుంచి ఇంటింటికీ జనసేన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో యాభై నియోజకవర్గాలకు ముందుగానే ఇన్ ఛార్జులను నియమించాలని భావిస్తున్నారు. నమ్మకమైన, నీతినిజాయితీలున్న వారిని ఇన్ ఛార్జులుగా ఎంపిక చేయడంతో పాటు అక్కడ పర్యటించేందుకు కూడా పవన్ కల్యాణ్ ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది.

# జగన్ విషం చిమ్ముతున్నారు

తమిళనాడులో రాజకీయ పార్టీలు రాజకీయంగా విభేదించినా... రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తాయని ఏపీ మంత్రి పార్థసారథి అన్నారు. ఏపీలో మాత్రం స్వార్థపూరిత ప్రతిపక్షం ఉందని మండిపడ్డారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో జరిగిన తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చేందుకు కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. అబద్ధాలే పునాదిగా పబ్బం గడుపుకునేందుకు జగన్ యత్నిస్తున్నారని పార్థసారథి విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వంలో పోలవరం 70 శాతం పూర్తయినప్పటికీ... జగన్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయిందని అన్నారు. జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బాధ్యత గల రాజకీయ నాయకుడిగా జగన్ వ్యవహరించాలని హితవు పలికారు.

## రాష్ట్రానికి ఏం కావాలో పార్లమెంటు ద్వారా
# కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి

- మొదటి పేజీ తరువాయి

తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి. అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను" అని చంద్రబాబు వివరించారు.

**ప్రజలతో మరింత మమేకమవ్వండి**

"రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారు... పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాలి. ఎంపీలు ప్రజలతో మమేకమై పనిచేయాలి. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు. ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు మీరు పని చేయాలి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన రాష్ట్రానికి ప్రధాని మోదీ మూడు సార్లు రాష్ట్రానికి వచ్చారు. యోగాంధ్ర వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. వీటిని మనం విజయవంతం చేశాం. జాతీయ స్థాయిలో రాష్ట్ర ఇమేజ్ పెరిగింది. దీన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలి. మామిడి రైతులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయం వచ్చేలా చూడాలి. పల్ప్ పరిశ్రమలకు జీఎస్టీ తగ్గించే అంశంపైనా సంప్రదింపులు జరపాలి. ఇటీవల ఏపీలో జరిగిన పరిణామాలను వివరించాలి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. సమయానుకూలంగా వ్యవహరించి సభలో క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, జనాభా నిర్వహణ, పీ4 వంటి అంశాలను వివరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదే సమయంలో నేరపూరిత రాజకీయ అంశాల ప్రస్తావన వచ్చినప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించాలి" అని అన్నారు.

**క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సివస్తోంది**

ఎంపీలతో సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను ప్రస్తావించారు. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందనేది జగన్ ప్రవర్తనతో అర్థమవుతోందని చెప్పారు. "జగన్ కారుకింద పడి తన భర్త చనిపోయాడని సింగయ్య భార్య ఫిర్యాదు చేస్తే... ఆ కేసులో నిందితుడిగా ఉన్న జగన్, సింగయ్య కుటుంబాన్ని పరామర్శ పేరుతో తన ఇంటికి పిలిపించుకుని 'లోకేశ్ నాకు కోటి రూపాయలు ఇస్తానని ఆశచూపారు... అందుకే కేసు పెట్టాను' అని బెదిరించి మరీ ఆమెతో చెప్పించారు. వివేకా హత్య సమయంలోనూ ఇదే తరహా డ్రామా ఆడారు. వివేకా చనిపోయారని నేను బాధపడితే నాపైనే ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ కథనాలు రాశారు. సీఎంగా ఉన్న నాపైనే హత్యారోపణలు చేసే ధైర్యం చేశారంటే ఎంత బరితెగించినవాళ్లో అర్థం చేసుకోవాలి. మన దురదృష్టం కొద్దీ అలాంటి వాళ్లతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ఎంపీలుగా మీరూ అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలి" అని ఎంపీల సమావేశంలో అన్నారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశ అంశాలను కూడా ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

# తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయింది

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతి స్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. నదుల్లో రెండు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయిందని... ఇప్పుడు తెలంగాణలో ఎలాంటి సెంటిమెంట్లు లేవని అన్నారు.
రేవంత్ రెడ్డి ప్రజలచేత ఎన్నుకోబడిన నేత అని... నామినేట్ చేయబడిన వ్యక్తి కాదని నారాయణ చెప్పారు. పొట్టివాడు గట్టివాడు అని కితాబునిచ్చారు. తెలంగాణకు రేవంత్ ఎలాంటి అన్యాయం చేయలేదని అన్నారు. రేవంత్ ను విమర్శిస్తూ రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదని చెప్పారు. నీళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం... తల్లిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం వంటిదేనని అన్నారు. బనకచర్లపై తొలుత మాట్లాడింది తానేనని నారాయణ చెప్పారు. ఈ ప్రాజెక్టు గురించి చంద్రబాబు కొంచెం అతిగా మాట్లాడారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే బనకచర్లను తెరపైకి తెచ్చారని అన్నారు. తొలుత పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారు. బనకచర్ల ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదని అన్నారు. ఇది రూ. 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని... రూ. 2 లక్షల కోట్లు అవుతుందని చెప్పారు. రెండు రాష్ట్రాలు వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని హితవు పలికారు.

# టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా

- మొదటి పేజీ తరువాయి

ఇటీవలే కేంద్రప్రభుత్వం ఆయన ను గోవా గవర్నర్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన టీడీపీ ప్రాథమిక సభ్యత్వం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా చేశారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో పనిచేసేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీలో ఎన్నో అవకాశాలు అందుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇన్ని అవకాశాలు కల్పించిన పార్టీకి, సీఎం చంద్రబాబుకు అశోక్ గజపతిరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇటీవలే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తనకు గోవా గవర్నర్‌గా అవకాశం కల్పించిన నేపథ్యంలో పార్టీకి పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే గోవా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించవలసిందిగా ఆయన టీడీపీ అధిష్ఠానాన్ని కోరారు. ఈ మేరకు రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు పంపించారు.

**ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం**

అశోక్ గజపతి రాజు టీడీపీలో సీనియర్ నేత. విజయనగరం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీగా ఒకసారి గెలుపొందారు. అశోక్ గజపతి రాజు తన తండ్రి పీవీజీ రాజు బాటలోనే రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. అశోక్ గజపతి రాజు తొలిసారిగా 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా ఏపీ శాసనసభకు ఎన్నికయ్యారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి అశోక్ గజపతి రాజు పార్టీలో కొనసాగుతున్నారు.
1983లో టీడీపీ నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు రెండవసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో కూడా విజయనగరం నుంచి విజయం సాధించారు. అయితే, 2004లో అశోక్ గజపతిరాజు ఓటమి పాలయ్యారు. కానీ, 2009లో తిరిగి అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా కూడా పనిచేశారు.

**కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు**

2014లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన అశోక్ గజపతి రాజు ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాణ శాఖ మంత్రిగా చేశారు. 2018లో ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వచ్చేవరకు ఆయన కేంద్ర మంత్రిగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మరోసారి బరిలో నిలిచిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అదే సమయంలో విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు బరిలోకి దిగి ఓడిపోయారు. అయితే, 2024 ఎన్నికల్లో విజయనగరం నుంచి బరిలో దిగిన అదితి గజపతిరాజు విజయం సాధించారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?

- మొదటి పేజీ తరువాయి

మమ్మల్ని కూడా ఫాంహౌస్ లోనే పడుకోమంటారా? అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని జగ్గారెడ్డి అన్నారు. పదేళ్లు రాజభోగం అనుభవించి పదవి పోయేసరికి షాక్ లో ఉన్నారని అన్నారు. కేటీఆర్ కు పదవి లేదనే బాధ ఓవైపు, చెల్లెలి స్ట్రోక్ మరోవైపు ఉందని చెప్పారు.

## నా నియోజకవర్గంలో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోంది

- మొదటి పేజీ తరువాయి

అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇది రూ. 3,200 కోట్ల స్కామ్ మాత్రమే కాదు... 30 వేల ప్రాణాలు బలిగొన్న స్కామ్

- మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు, కాళేశ్వరం ప్రాజెక్టులపై ఈడీ విచారణ జరుగుతోందని... ఏపీలో జరిగిన భారీ లిక్కర్ స్కామ్ పై కూడా ఈడీ విచారణ జరపాలని సోమిరెడ్డి డిమాండ్ చేశారు. రూ. 50 కోట్లు పెట్టి కుక్క పిల్లను కొన్నానని ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు పెడితే... అది ఫేక్ అని కూడా తెలుసుకోకుండానే ఈడీ స్పందించిందని... ఏపీ లిక్కర్ స్కామ్ పై కూడా ఈడీ అదే విధంగా స్పందించాలని కోరారు. పహల్గామ్ టెర్రరిస్టులపై ప్రధాని మోదీ తీసుకున్న చర్యలు చూశామని... అదే విధంగా ఆర్థిక ఉగ్రవాదులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు.

## చంద్రబాబు చేస్తున్న ద్రోహం గురించి ప్రజలు ఆలోచించాలి

- మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ రంగానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఐదేళ్లలో హంద్రీనీవా పూర్తి చేయాలని వైఎస్సార్ భావించారని చెప్పారు.
ప్రాజెక్టులను నాశనం చేసిన చంద్రబాబు... మళ్లీ జగన్ ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. కర్నూలు నుంచి హైకోర్టును, లా యూనివర్సిటీని తరలించారని విమర్శించారు. చంద్రబాబు చేస్తున్న ద్రోహం గురించి ప్రజలు ఆలోచించాలని చెప్పారు. 16 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏం సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## నాపై నీచమైన వ్యాఖ్యలు చేసిన భానుపై చర్యలు తీసుకోండి

- మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. తనను వ్యాంప్ కు ఎక్కువ... హీరోయిన్ కు తక్కువని నీచమైన వ్యాఖ్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ గురించి ఎవరైనా ఇంత నీచంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడిన భాను ప్రకాశ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలపై గొంతెత్తినందుకు గాలి భాను తనను దుర్భాషలాడుతూ బాధ పెట్టారని రోజా అన్నారు. ఇది కేవలం తనకు మాత్రమే జరిగిన అవమానం కాదని... అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించేందుకు ధైర్యం చేసిన ప్రతి మహిళపై జరిగిన దాడి అని చెప్పారు. ఇది ఒక ప్రమాదకరమైన సంస్కృతి అని అన్నారు.

# అనుకున్న సమయం కంటే ముందే భారత సైన్యానికి ఏకే-203 తుపాకులు

భారత సైన్యం అమ్ములపొదిలోకి అత్యాధునిక ఏకే-203 అస్సాల్ట్ రైఫిల్స్ చేరనున్నాయి. ఇవి సైనికుల పోరాట సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. భారత్, రష్యా సంయుక్తంగా ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలోని కోర్వా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఇండో-రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఆర్ఆర్ పీఎల్) ద్వారా ఈ రైఫిల్స్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. నిర్మాణం మరియు వ్యయం: భారతదేశం, రష్యా మధ్య సుమారు ?5,200 కోట్ల ఒప్పందంలో భాగంగా 6 లక్షలకు పైగా ఏకే-203 రైఫిల్స్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 1,18,000 రైఫిల్స్ భారత సైన్యానికి అందాయి. డిసెంబర్ 2025 నాటికి ఈ రైఫిల్స్ ఉత్పత్తిలో 100 శాతం స్వదేశీకరణ సాధించాలని భారత్ యోచిస్తోంది. వాస్తవానికి ఒప్పందం ప్రకారం 2032 నాటికి 6 లక్షల రైఫిళ్లను సైన్యానికి అందించాల్సి ఉంది. అయితే, అనుకున్న సమయానికి 22 నెలల ముందే రైఫిళ్లను సైన్యానికి అందించేందుకు ఐఆర్ఆర్ పీఎల్ కృషి చేస్తోంది. సామర్థ్యం మరియు లక్షణాలు: ఈ రైఫిల్స్ నిమిషానికి 700 రౌండ్ల వేగంతో కాల్పులు జరపగలవు. ఇవి 7.62 %ఇ% 39ఎంఎం క్యాలిబర్ కలిగి ఉంటాయి. వీటి బరువు కేవలం 3.8 కిలోగ్రాములు, ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఇన్సాస్ రైఫిల్స్ (4.15 కిలోగ్రాములు) కంటే తేలికైనవి. ప్రభావవంతమైన ఫైరింగ్ రేంజ్ 800 మీటర్ల వరకు ఉంటుంది. వీటిని 'షేర్' అని కూడా పిలుస్తారు.
ప్రాముఖ్యత: ఈ అత్యాధునిక రైఫిల్స్ భారత సైన్యం యొక్క ఫైర్‌పవర్‌ను పెంచి, సరిహద్దు భద్రతను బలోపేతం చేస్తాయి. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా దేశీయంగా ఈ రైఫిల్స్ ఉత్పత్తి కావడం భారతదేశ రక్షణ రంగంలో స్వయం సమృద్ధిని సూచిస్తుంది. ఈ రైఫిల్స్ భారత సైన్యానికి లభ్యం కావడంతో దేశ రక్షణ సామర్థ్యం మరింత పటిష్ఠమవుతుందని రక్షణ నిపుణులు పేర్కొంటున్నారు.

# డిప్యూటీ ఎంపీడీవో మహేష్ ను సన్మానించిన ప్రజాప్రతినిధులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలానికి నూతనంగా డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన మహేష్ ను జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్ లోత దేవుడు ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు సర్పంచులు ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, దుస్సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కుందేరి రామకృష్ణ, వీరేంద్ర ప్రసాద్, కృష్ణవంశీ,కొర్ర సుభద్ర,ముర్ల కమలమ్మ, బొబ్బిలి లక్ష్మి నాగరాజు,బుజ్జిబాబు, ఎంపీటీసీలు రాజేశ్వరి, అంపురంగి బుజ్జిబాబు, రాజులమ్మ,మొట్టడం సత్యనారాయణ,కొర్ర బీమారావు,కిల్లో ఈశ్వరమ్మ, లోవ కుమారి తదితరులు పాల్గొని డిప్యూటీ ఎంపీడీవో మహేష్ ను సన్మానించారు.


పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


# సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాన్ని దృష్టిలో






- వ్యాధుల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని
- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- అశ్రద్ధ చూపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- ఇకపై ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం నిషేధం
- కలెక్టర్ విజయ కృష్ణన్


**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, జూలై 18 :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యాధుల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎంపిడి ఓలు, లైన్ విభాగాల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు అధికంగా ప్రబలే ప్రమాదం ఉండటంతో గ్రామాల్లో నీరు నిలిచే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించాలన్నారు. బ్లీచింగ్ సామగ్రిని విస్తృతంగా వినియోగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని, గ్రామాల పారిశుధ్యం, దోమల నివారణకు నిరంతర చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమాలను సచివాలయ సిబ్బంది సహకారంతో నిర్వహించాలన్నారు. రాపిడ్ కిట్ల ద్వారా వ్యాధుల నిర్ధారణ పరీక్షలు ముమ్మరంగా నిర్వహించి, వ్యాధుల మూలాలను గుర్తించి నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని చెప్పారు. మెడికల్ కిట్లు సమయానికి అందుబాటులో ఉంచి, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పురపాలక సంఘాల్లో యాంటీ లార్వా, ఫాగింగ్ ఆపరేషన్లు విస్తృతం గా చేపట్టి కాలువలు, డ్రైన్లలో మందుల పిచికారీ చేయాలని ఆదేశించారు. పల్లె మరియు పట్టణ ప్రాంతాల్లో మురుగు నీటి నిల్వలు లేకుండా చూడాలని, అంగన్‌వాడీలు, వసతి గృహాల ప్రాంగణాల్లో దోమల పెరుగుదలకు కారణమవుతున్న గడ్డి, చెత్తను ఉపాధి హామీ పనుల్లో భాగంగా తొలగించాలని పేర్కొన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటిస్తూ చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలను నివారించేందుకు నీటి పైపుల లీకేజీల ను సరిచేయాలని, ప్రతి గ్రామంలో డ్రైనేజీలను పరిశీలించి ఎక్కడా నీరు నిలవకుండా బ్లీచింగ్ చేయాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్ పటిష్టంగా నిర్వహించాల్సిందిగా తెలిపారు. స్వచ్ఛత కోసం అవసరమైన క్లాప్ మిత్రులను నియమించి వారికి జీతాలు సమయానికి చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు రోజువారీ గ్రామాల్లో చేయాల్సిన పనులను సమర్థవంతంగా నిర్వర్తిస్తే వ్యాధులు ప్రబలే అవకాశం ఉండదని, ఎటువంటి అశ్రద్ధను సహించబోమని హెచ్చరించారు. రేపు మూడవ శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్క అధికారి తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు.

ఇకపై జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, అధికార సమావేశాల్లో ప్లాస్టిక్ బాటిళ్ల వినియో గాన్ని పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగం నియంత్రణకు సాధ్యమైనంతవరకు పునర్వినియోగించదగిన పదార్థాలు ఉపయోగించాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో డిపిఒ, డిపిఆర్సీ కోఆర్డినేటర్, జి.ఎస్.డబ్ల్యూఎస్, గ్రామీణ నీటి సరఫరా, ఏపీ ఈపీడీసీఎల్, డ్వామా ఏపీడి, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మురిపిస్తున్న మేఘాలు
# చినుకు పడని వైనం

### పర్యావరణంలో విభిన్న మార్పులు ఉక్కపోతతో జనం విలవిల







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 18:** విశాఖ నగరంలో విభిన్నవాతావరణం. ఎండవేడికి ఉక్కపోతకు అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు విలవిలాడుతున్నారు. మూగ జీవాల సంగతి దేవుడేరుగు.ఇదిగో వర్షాలు అంటున్నా వాతావరణ శాఖ. కరుణించని వరుణుడు.ఐదు నిమిషాలు చినుకులతో రోజంతా నరకమే,, వర్షం పడుతుందని ఆనందించే లోపే ఎండవేడికి ఆశలు ఆవిరైపోతున్నాయి. వర్షాకాలంలో ఈ ఎండలు ఏంటని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. వీటన్నిటికీ ప్రధాన కారణం ప్రజల్లో చైతన్యం లేకపోవడం విస్తరిస్తున్న జనార్ణ్యం.కాంక్రీట్ జంగిల్ చెట్ల నరికివేత ప్రకృతికి హాని చేసే పనులతో ప్రకృతి ప్రకోపానికి ప్రజలు అల్లాడి వలసిందే.

# నగర మేయర్ కు ఘన స్వాగతం పలికిన జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 18 :** స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు గానూ మహా విశాఖ పట్నం నగర పాలక సంస్థకు సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరీలో ప్రథమ స్థానం పురస్కారాన్ని ఢిల్లీలో స్వీకరించి నేడు జీవీఎంసీ కి విచ్చేసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు సంబంధించి సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరీలో జీవీఎంసీ ప్రథమ స్థానం అవార్డును పొందిందని, విశాఖ నగరానికి ఒక మంచి గౌరవం అని,అందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ఉన్నతాధికారులు, ప్రజా ఆరోగ్య అధికారులు ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు, మరీ ముఖ్యంగా ప్రజల సహకార సమిష్టి కృషితోనే ఈ అవార్డు జీవీఎంసీకి దక్కిందని తెలిపారు. ఇదే కృషితో 2025 స్వచ్ఛ సర్వేక్షన్ లో దేశంలోనే ప్రథమ స్థానం సాధనకు మరింత కృషి చేయాలని అధికారులకు, ఉద్యో గులకు నగర మేయర్ ఈ సందర్భంగా సూచిం చారు ఈ ఘన స్వాగత కార్యక్రమంలో జీవీఎం సీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజనీరు పల్లంరాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ. ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి ఈ ఎన్ వి సురేష్ కుమార్, డి సి ఆర్ ఎస్ శ్రీనివాస్,ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బి.వి.రమణ, ఇతర జీవీఎంసీ అధికారులు, ఇంజనీర్లు ,ఉద్యోగులు తదితరు లు పాల్గొన్నారు.

# విద్యాశాఖ నిర్లక్ష్యంతో తెరుచుకోని 14 పాఠశాలలు





- లక్ష్మీపురం, బుంగాపుట్టు పంచాయతీలలో ఉపాధ్యాయులు లేక మూతపడ్డ పాఠశాలలు.
- విద్యార్థులు పాఠశాలకు వెళ్ళలేక గృహాలలోనే ఉంటూ చదువుకు దూరం.
- గుమ్మసిరగంపుట్టు పి ఆర్ రహదారి నుండి బుంగాపుట్టు వెళ్లే మార్గంలో 200 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.
- లక్ష్మీపురం పంచాయితీలో ఆగిపోయిన పాఠశాల భవనం పూర్తి చెయ్యాలి.
- గడ్డిబంధ, మురుగు చెరువు గ్రామాలలో ఆశ వర్కర్లను నియమించాలి.
- లక్ష్మిపురం పంచాయతి సర్పంచ్ కొర్ర త్రినాథ్, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18.** విద్యాశాఖ నిర్లక్ష్యంతో ఇప్పటికి వరకు పాఠశాలలు తెరుచుకోలేదు. దీంతో ఆయా పాఠశాలల విద్యార్థులు పాఠశాలకు దూరంగా ఉండి చదువుకు దూరం అయ్యి ఇంట్లోనే పరిమిత అవుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం, బుంగాపుట్టు పంచాయితీలలో నేటి వరకు 14 పాఠశాలలు ప్రారంభం కాక ఆయా పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, గిరిజన సంఘం మండల అద్యక్షుడు ఎంఎం శ్రీను పాడేరు ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ.. మండలంలో ఉన్న లక్ష్మీపురం పంచాయితీలో 8 గ్రామాలలో, బుంగాపుట్టు పంచాయతీలో 6గ్రామాల పాఠశాలలో ఉపాధ్యాయులు నియమించాలని పాఠశాల ప్రారంభమై నేటికీ రెండు నెలలు కావస్తున్న పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని పాడేరు ప్రజా సమస్యల వేదికలో వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఉపాధ్యాయులు లేక పాఠశాలలు నడవడం లేదని, పిల్లలు ఎలా చదవాలో, ఎలా రాయాలో తెలియక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఆయా పాఠశాలలో వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే లక్ష్మీపురం పంచాయతీలో ఆగిపోయిన స్కూల్ భవనాలను అదనంగా నిధులు కేటాయించి భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని, నాడు నేడు నిధులు తో గతంలో నిర్మించిన భవనాలు పూర్తి కాలేదని ఫిర్యాదు చేశామన్నారు. పాఠశాలలో ఎంటీఎస్ ఉపాధ్యాయులను నియమించి వెంటనే తరగతులు ప్రారంభించాలని అన్నారు. అలాగే పంచాయితి పరిధిలో అన్ని గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించాలన్నారు. సీసీ రోడ్డు లేక గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గుమ్మ సిరగంపుట్టు గ్రామం మీదుగా జోలపుట్టు ఆర్ అండ్ బి రోడ్డు నుండి లక్ష్మీపురం వెళ్లే పిఆర్ రోడ్డు దగ్గర సుమారు 200 మీటర్లు సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన పీఎం జన్మన్ రోడ్లు తక్షణమే పనులు ప్రారంభించా లన్నారు. అలాగే కించాయిపుట్టు పంచాయితీలో కించాయిపుట్టు, గడ్డిబంద గ్రామాలతో పాటు ఏనుగురాయి పంచాయతీలో మురుగుచెరువు గ్రామలలో ఖాళీగా ఉన్న ఆశ వర్కర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆశ వర్కర్ల ఖాళీ జాబితాలో ఈ గ్రామాల పేర్లు లేదని ఫిర్యాదు చేశామని, గతంలో అనారోగ్యం కారణంగా మృతి చెందిన ఆశ వర్కర్ స్థానంలో నూతన నోటీఫికేషన్ విడుదల చేసీ భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ లో ప్రభుత్వ అధికారులకు లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందించడం జరిగిందని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే పంచాయితీలో ఉన్న ఆదివాసి గిరిజన ప్రజలందరినీ సమీకరించి గ్రీవెన్స్ హాల్ బయట ఆందోళన చేపడతామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# మండలంలో పలు చెక్ డ్యాములను పరిశీలించిన ఇంజినీరింగ్ అధికారులు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో వ్యవసాయ సాగు కు అనుకూలంగా సాగునీటి ఇబ్బందులు రాకుండా ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఇరిగేషన్ డివిజన్ డిఈఈ జనార్ధన్ మండలంలో పలు చెక్ డ్యాములను, నిర్మాణంలో ఉన్న వాటిని పరిశీలించారు. బొడ్డుమాను పరిధి,నిట్ట మామిడి పాలెం, రాళ్లగడ్డ, కొత్తగూడెం,పెదవలస, అసరాడ గ్రామాలలో సాగునీటి వనరులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి ఇరిగేషన్ ఏఈఈ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం






- అధికారులపై మండిపడిన ప్రజా ప్రతినిధులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా మారింది. ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సమన్వయంతో జరిగిన ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు హాజరయ్యారు. సమావేశంలో ముఖ్యంగా విద్యాశాఖ పనితీరు విషయంలో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, పాఠశాలలు స్థలంలో ఉన్నా విద్యార్థుల భవిష్యత్తు చీకట్లో పడుతోందని వారు ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పరిస్థితి ఈ స్థాయికి చేరిందని మండిపడ్డారు. పాత్రునిగుంట పాఠశాల ఉపాధ్యాయునిపై గాలికొండ సర్పంచ్ బుజ్జిబాబు తీవ్ర స్థాయిలో స్పందించారు. ఉపాధ్యాయులు పాఠాలు చెప్పకుండా నిద్రపోతున్నారా అని, విద్యార్థులు చదువులో వెనుకబడిపోతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఏటిడబ్ల్యూలు, ఎంఈఓలు విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంజనీరింగ్ శాఖ అధికారులు చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎంపీటీసీలకు, సర్పంచులకు తెలియచేయకుండా ప్రోటోకాల్ పాటించకుండా ఉన్నారని అన్నారు. ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ వర్షాకాలం కనుక సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ఆరోగ్యశాఖ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని, మందులు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో విద్యాశాఖతో పాటు అటవీ, ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. సమస్యలపై నిలదీసిన ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక కొంతమంది అధికారులు అసౌకర్యానికి లోనయ్యారు. చివరికి అధికారులను మరింత జవాబుదారీగా పనిచేయాల్సిందిగా నేతలు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోతా దేవుడు, డిప్యూటీ ఎంపీడీవో మహేష్, ఏవో ఇమ్మానియేల్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని ప్రజలు గుర్తుపెట్టుకుంటారు.

- శోభకోట సర్పంచ్ శశిభూషణ నాయుడు
- బదిలపై వెళ్తున్న సచివాలయం సిబ్బందికి సన్మానం, బదిలీపై వచ్చిన సిబ్బందికి ఘన స్వాగతం
- ప్రజలకు మరింత సేవలు చేయండి:
- శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు





**హుకుంపేట పెన్ పవర్ జూలై 18 :** హుకుంపేట మండలం శోభకోట పంచాయతీ సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న సచివాలయం సిబ్బందికి వీడ్కోలు సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సచివాలయం సిబ్బందికి సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు,పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ సిబ్బంది, వెలుగు సిబ్బంది ఆశ వర్కర్స్ గ్రామ ప్రజల సమక్షంలో సచివాలయం సిబ్బందికి పూల బొకే ఇచ్చి దుస్సలువతో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు సచివాలయం సిబ్బందిన్ని ఉద్దేశించి మాట్లాడుతూ

కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క అధికారిని ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఈ సందర్భంగా ఆయన అన్నారు అలాగే ప్రజలకు మరింత సేవలు అందించాలని మనం చేస్తున్న వృత్తిని ఇష్టంగా చేయాలనీ దృఢ సంకల్పంతో ప్రజలతో మమేకం అయి ప్రజలకు సేవ చేసి ఎక్కడ పని చేసిన మంచి పేరు తెచ్చుకుని ప్రజా శ్రేయస్సు కోసం పని చేయాలనీ బదిలీపై వెళ్తున్న వారిని శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు అన్నారు అలాగే బదిలీపై తమ పంచాయితీ కార్యాలయానికి విచ్చేసినటువంటి. సిబ్బందిని ప్రేమతో ఆహ్వానించారు. అలాగే కార్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని ఆయన. హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్స్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# పీవీన్ మాధవ్ తో మర్యాద పూర్వక భేటీ ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 18 :** విశాఖపట్నంలోని తన నివాసంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ ని ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రజా స్వామ్య పరిరక్షణ, గ్రామీణ ప్రజల సమస్యలు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి గల అభివృద్ధి లోపాలు, గిరిజన హక్కులు,భాషా-సాంస్కృతిక పరిరక్షణ అంశాలపై గమ నార్హమైన చర్చ జరి గింది. కళా విప్లవం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపాల్సిన అవసరం ఎంతో ముఖ్యమని ఈ భేటీలో స్పష్టమైంది ఈ సందర్భంగా ప్రజాగాయ కుడు మజ్జి దేవిశ్రీ మాట్లాడుతూ "సామాజికం గా స్పృహ కలిగిన నేతలను కలవడం, ప్రజల గళంగా నేను వినిపించే అంశాలను రాజకీయ నేతల దృష్టికి తీసుకెళ్లడం నా బాధ్యతగా భావి స్తున్నాను. పీవీన్ మాధవ్ అందుకు ఎంతో శ్రద్ధ గా స్పందించారు మా భేటీ ద్వారా ఉత్తరాంధ్ర సమస్యలు ప్రజా ఆశయాలు ఒక రాజ కీయ వేదికపై ప్రతి ధ్వనించాయి ఇది ఒక గొప్ప అవకా సంగా భావిస్తున్నాను. నా ప్రజా ప్రయాణంలో ఇది మరొక మైలురాయి.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 16 వినతులు.



జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 18 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 16 వినతులు వచ్చాయ ని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లాన రు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 16 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 03, 3వ జోన్ కు 05, 5వ జోన్ కు 02, 8వ జోన్ కు 06 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యా దులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖా స్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరిం చాలన్నారు.

# జీకే వీధిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎంవీవీ సత్యనారాయణ గారి 19వ వర్ధంతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జీకే వీధి మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, కీర్తిశేషులు ఎంవీవీ సత్యనారాయణ 19వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా గుమ్మల్ల గొంది ప్రాంతానికి చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ యొక్క సేవలను కొనియాడారు. ఆయన సామాజిక సేవలు, ప్రజల పట్ల చూపిన అనురాగం ఇప్పటికీ ప్రజల మనసుల్లో చిరస్మరణీయంగా నిలిచాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జీకే మండల అధ్యక్షులు పోత్తూరు కొండలరావు, ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మాజీ మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, మామిడి బాలయ్యపడాల్, ముక్కలి మహేష్, సీనియర్ నాయకులు ముట్టడం నూకరాజు, వడేల పాండురాజు, మొట్టడం రామకృష్ణ, కంకిపాటి గిరిబాబు, ఎంవివి ప్రసాద్, అంపురంగి ఈశ్వరరావు, గొర్లె కోటేశ్వరరావు, కాకూరి వెంకటరమణ, గుంట బజ్జిబాబు పాల్గొన్నారు. అలాగే, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కాలి కళ్యాణి, టిడిపి యువనాయకులు అరడ గాబ్రియల్, ముర్ల భూపతిరాజు, మాతే కామరాజు, జర్త సోమలింగం, పంచాయతీ యువత, మహిళలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశంలోనే మరెక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో స్కేటింగ్ రింక్



- ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు వేదిక కానున్న విశాఖ
- వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , శాప్ చైర్మన్ రవి నాయుడు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 18 :** విశాఖ వి ఎం ఆర్ డి ఎ పార్క్ లో వి ఎం ఆర్ డి ఎ ఆధ్వర్యంలో శాప్ సహకారం తో అంతర్జా తీయ ప్రమాణాలతో స్కేటింగ్ రింక్ నిర్మాణం చేపడుతున్నామని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , శాప్ చైర్మన్ రవి నాయు డు అన్నారు. శుక్రవారం సాయం త్రం వి ఎం ఆర్ డి ఎ పార్క్ ఆవరణలో స్కేటింగ్ రింక్ నిర్మా ణ ప్రాంతాన్ని అధికారులతో కలిసి వీరిద్దరూ పరిశీలించారు. ఈ సందర్భంగా వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ దేశంలోనే మరెక్కడా లేని విధంగా ఇక్కడ వీఎమ్ఆర్డిఏ నిధులతో రింక్ ను నిర్మించటం జరుగుతోందని, 2027లో జరగనున్న ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియ న్ షిప్ పోటీలకి విశాఖ వేదిక కానుందని పేర్కొ న్నారు. విశాఖ ను క్రీడా విభాగంలో అభివృద్ధి కోసం వీఎమ్ఆర్డిఏ శాప్ ద్వారా పూర్తి సహకా రం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా స్కేటింగ్ రింక్ నిర్మాణానికి పలు సూచనలు చేశారు. అనంతరం స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల ని, శాప్ చైర్మన్ రవి నాయుడు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు పి బి వి ఎస్ ఎన్ బుచ్చిరాజు ఎం డి రమేష్ కుమార్ , జగదీశ్వరీ , వీఎమ్ఆర్డి ఏ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ పసుపులేటి నాగమణిని సన్మానించిన టిఎన్ఎస్ఎఫ్, టిడిపి నేతలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ పసుపులేటి నాగమణిని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ఇటీవలె మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. అందుకుగాను అభినందిస్తూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నేతలు ఆమెను సన్మానిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో గుంట బుజ్జి బాబు, ముక్కలి మహేష్, ఇతర తెలుగుదేశం పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారికి శుక్రవారం సారె సమర్పణ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 18 :** పెదవాల్తేర్ లో వేంచేసిన శ్రీకరకచెట్టు పోలమాం బ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం నాడు అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమం అంగరంగ వైభవంగ జరిగినది. ఉదయం 10.30 కి అమ్మవారికి మద్ది వారి పెద్దింటి దగ్గర నుండి సారె కార్యక్రమం ప్రారంభమై కోలాటాలతో సన్నాయి వాయిద్యాలతో కోలాహలంగా ఊరేగింపుగా పొలమాంబ అమ్మవారి గుడికి వచ్చారు . అలాగే చినవాల్తేరు, శివాజిపాలెం, ఆదర్శనగర్ నుండి మహిళలు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. సారె సమర్పించిన భక్తులందరూ అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనరు టి. అన్నపూర్ణ, విశాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ఎం. శ్రీధర్,17 వ వార్డు కార్పొరే టర్ గేదెల లావణ్య, 20 వ వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి , పెద వాల్తేరు గ్రామ సేవా సం ఘం నాయకులు, టీడీపీ నాయకులు బైరెడ్డి పోతం రెడ్డి , బొట్టా రమణ , కాళ్ల శంకర్ , అమరేంద్ర తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో వార్డుల వారీగా సమీక్ష సమావేశం







- ఈ సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ, జీవీఎంసీ, పోలీస్ అధికారులు

**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 18 :** జీవీఎంసీ 89వ వార్డ్, కొత్తపాలెం నుంచి 4 వెళ్లే దారిలో ధనుష్ కల్యాణ మండపం నందు ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు ఆధ్వర్యంలో 89, 90, 91, 92 వార్డ్ ల వారీగా రెవెన్యూశాఖ, జీవీఎంసీ, సచివాలయం, పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో వార్డ్ నాయకులు రెవెన్యూ, సివిల్ సప్లై, రోడ్ నిర్మాణం, కాలువల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. దీనిపై ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ వార్డ్ లో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, రెవెన్యూశాఖకు ప్రజలు నుండి వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని, సివిల్ సప్లై సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోన్ 8 జోనల్ కమిషనర్ హైమావతి, మండల తహశీల్దార్ రమేష్, టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ, వాటర్ సప్లై డిఈ వీరయ్య, కూటమి నేతలు బొడ్డేటి విజయ్, బంగారు తులసిరామ్, బాలసుబ్రహ్మణ్యం, దాడి రమేష్ నాయుడు, మూర్తి పట్నాయక్, కంపర ఆనంద్, యలమంచిలి ప్రసాద్, బాలరాజేశ్వరరావు, నరవ అనూష, లత, సీతారాం, శరగడం అరుణ్ కుమార్, కనకకుమార్, నరేంద్ర, జీలని, దాడి సురేష్, గవ్వ భాస్కర్ మరియు రెవెన్యూ, జీవీఎంసీ సిబ్బంది, పోలీస్ అధికారులు, సివిల్ సప్లై, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# తహసీల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు ఎంపీటీసీలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలానికి నూతనంగా తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన అన్నాజీ రావును జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్ లోత దేవుడు ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు సర్పంచులు ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిసి తహసీల్దార్ కు పుష్పగుచ్చం అందించి, దుస్సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కుందేరి రామకృష్ణ, వీరేంద్ర ప్రసాద్, కృష్ణవంశీ,కొర్ర సుభద్ర,ముర్ల కమలమ్మ, బొబ్బిలి లక్ష్మి నాగరాజు,బుజ్జిబాబు, ఎంపీటీసీలు రాజేశ్వరి, అంపురంగి బుజ్జిబాబు, రాజులమ్మ,మొట్టడం సత్యనారాయణ,కొర్ర బీమారావు,కిల్లో ఈశ్వరమ్మ, లోవ కుమారి తదితరులు పాల్గొని తహసీల్దార్ ను సన్మానించారు.

## సుపరిపాలన లో తొలి అడుగు

## అభివృద్ధి సంక్షేమ ఫలాల ప్రతి ఇంటికి వివరిస్తూ పర్యటన





**ములగాడ, పెన్ పవర్, జులై 18 :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 59 వార్డు వాయుపుత్ర కాలనీ నుండి లేబర్ జంక్షన్ వరకు. ఇంటింటికి తిరిగి గడిచిన గత సంవత్సరం లో చేసిన అభివృద్ధి మరియు అందించిన సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఇంటికి వివరిస్తూ పర్యటనలో ప్రజలు వారి చెప్పిన సమస్యలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా మన ప్రియతమ నాయకులు ప్రభుత్వం విప్ గణబాబు లితనయుడు మౌర్య సింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పి ఎన్ టి యు సి అధ్యక్షులు నక్క లక్ష్మణరావు , వార్డు అధ్యక్షులు ఉరుకుటి హరిబాబు, క్లస్టర్, డొంకన రాంబాబు, ప్రధాని కార్యదర్శి మిత్తి రెడ్డి శంకర్ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్, బుటి శ్రీను, పొట్నూరి లక్ష్మి, స్టేట్ నాయకులు జిల్లా నాయకులు, మహిళానాయ కురాలు కె ఎస్ ఎస్ లు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో 12 వ వార్డు రోడ్లకు మోక్షం

- కనకదుర్గ నగర్ సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెలగపూడి
- వైసిపి పాలనలో రోడ్లుప్యాచ్ వర్క్ కే పరిమితం పది సంవత్సరాల ప్రజల కల నెరవేరిన వేళ
- ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థల సేకరణచేయండి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 18:** విశాఖ తూర్పు నియోజకవర్గం 12,వ వార్డు కనక దుర్గానగర్, న్యూ అంబేడ్కర్ నగర్ లో రోడ్లు నిర్మించి పది సంవత్సరాల పైమాటేనని ఎన్నికల హామీలను భాగంగా కూటమి ప్రభుత్వం 30,లక్షలు తో, సిమెంట్ రోడ్లు,కాలువలు, నిర్మాణం కొరకు జీవీఎంసీ నిధులు మంజూరు చేయడం జరిగిందని, త్వరతిగతిన పనులు పూరి చేసి ప్రజలకు అందుబాటులో రోడ్లు తీసుకురావడం జరుగుతుందని ప్రజలు జరుగుతున్న పనులకు సహకరించాలని ప్రజలకు తెలియజేస్తూ పనులను ప్రారంభించేందుకు భూమి పూజ చేసి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుచు వార్డులో అన్ని వీదులో తారు రోడ్లు కాలువలు శిధిలవస్థకుచేరాయని రోడ్లు ఎక్కువ కాలం మనన్నెందుకు తారు రోడ్లు బదులు సిమెంట్ రోడ్లు వేయిస్తున్నామనియు త్వరలోనే వార్డులో అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేశారు. స్థానిక సమస్యలపై పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ అంచలవారీగా ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అంది విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు.కార్యక్రమం లో, రాష్ట్ర ఆర్గాన్సజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసి రావు, జీవీఎంసీ, ఎస్,ఇ, కృష్ణారావు, ఇ,ఈ, శాంతిరాజు, డి, ఈ, వెంకటరావు,వార్డు అధ్యక్షులు, గాడి సత్యం,వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు.పార్లమెంట్ సెక్రటరీ,ఏడువాక సన్యాసిరావు,గోపాల్,గోపల్లి రామకృష్ణ,రవి కుమార్, నర్సింగ్, బసవ దేముళ్ళు. లక్ష్మి,రాపర్తి గణపతి కాయత గోవింద్,దువ్వి తాతరావు, బండారు శంకర్, కాంతారావు దువ్వి సంతోష్, వానపల్లి గణేష్ తిమోతి, సర్వసిద్ధి గోపి,ధనల ఈశ్వరరావు అంటే గుమ్మవిజయ,రమా,వరలక్ష్మి, మహాలక్ష్మి,పద్మ, బొత్స లక్ష్మి,పైడి మల్లేశ్వరరావు, బాల నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

# డ్రోన్ కెమెరాలతో పోలీసింగ్ మరింత సమర్థవంతం





- మూడో విడత శిక్షణ ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**విశాఖపట్నం (కైలాసగిరి), పెన్ పవర్, జూలై 18 :** అనకాపల్లి జిల్లాలో నేరాల నియంత్రణ, లా %ఆ% ఆర్డర్ పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు మొదలైన పోలీస్ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, అత్యాధునిక డ్రోన్ కెమెరాల వినియోగంపై జిల్లా పోలీసులకు మూడో విడత శిక్షణ ప్రారంభమైంది.

విశాఖపట్నం ఆర్మ్డ్ రిజర్వ్, కైలాసగిరి పోలీస్ మైదానంలో మూడు రోజుల పాటు 25 మంది పోలీసు సిబ్బందికి ఈ శిక్షణ ఇవ్వబడుతోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ నేరాల నియంత్రణలో డ్రోన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని, జూద కార్యకలాపాలు, బహిరంగ మద్యపానం వంటి వాటిపై పటిష్టంగా నిఘా పెట్టేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను నియంత్రించేందుకు డ్రోన్లను విస్తృతంగా వినియోగించబోతున్నామని, ప్రతి పోలీస్, ప్రజల సహకారంతో జిల్లా నేరాల నియంత్రణలో డ్రోన్లు డేగ కన్ను లాగా సహకరిస్తాయి.

సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ బెండి వెంకటరావు మాట్లాడుతూ..సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేరాల నివారణలో ముందుగానే మోసపూరిత, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్య కూడళ్ళు, రద్దీ ప్రాంతాలు, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలకు కారణమయ్యే ప్రదేశాలను డ్రోన్ల ద్వారా నిఘా పెడుతున్నాం. అలాగే విఐపీ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలపై కచ్చితమైన నిఘా ఏర్పాటుకు కూడా డ్రోన్లు వినియోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ ఎస్సై సురేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# తలసేమియా బాధితుల సహాయార్థం





తలసేమియా రన్, మ్యూజికల్ నైట్ ఏర్పాట్ల నిర్వహణపై సమీక్ష

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 18 :** విశాఖ ఆర్.కె.బీచ్ రోడ్డులోజులై 19న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆధ్వ ర్యంలో తలసేమియా బాధితుల సహాయార్థం చేపడుతున్న తలసేమియా రన్, మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్ల నిర్వ హణపై శాప్ ఛైర్మన్ రవినాయుడు, వీఎమ్ఆర్డీ ఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ , ఎన్టీఆర్ ట్రస్ట్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అడుసుపల్లె గోపీ ఈరోజు వీఎమ్ఆర్డీఏ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాప్రతీయుడు మాట్లాడుతూ తలసేమియా రన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా, సమర్ధవంతంగా నిర్వహించేం దుకు ప్రతీ ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. తాగునీరు, మెడికల్, అంబులె న్స్, సెక్యూరిటీ, పార్కింగ్, స్టాల్స్, ట్రాఫిక్, కంట్రోల్ రూమ్‌లను సమర్ధవంతంగా నిర్వహిం చాలన్నారు. అవసరమైతే స్వచ్ఛంద సంఘాల ను సమన్వయం చేసుకోవాలన్నారు.అనంతరం ట్రస్ట్ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ రన్ ప్రారంభం నుంచి ముగింపు వరకూ పక్కా నిఘా తో పర్యవేక్షించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతీఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే వీఎమ్ఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ మాట్లాడుతూ కార్యక్రమంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ప్రతీ పాయింట్ దగ్గర వలంటీర్లు జాగ్రత్త చర్యలు పాటించాల న్నారు.

ఈ సమీక్షలో శాప్ డైరెక్టర్లు పి.బి.వి.ఎస్.ఎన్. బుచ్చిరాజు, ఎమ్.డి.రమేష్ కుమార్, వైజాగ్ వాలంటీర్స్ ఫౌండర్ సతీష్ , శాప్, వీఎమ్ఆర్డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్రపై ఎంపీడీఓ సమీక్ష సమావేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు నేతృత్వంలో డిప్యూటీ ఎంపీడీవో మహేష్ మరియు మండలంలోని అన్ని పంచాయితీ కార్యదర్శులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.19వ తేది నా జరగబోయే మూడో శనివారం నాడు ప్రత్యేక కార్యక్రమంగా "ఎండ్ ఆఫ్ ప్లాస్టిక్ పొల్యూషన్" అనే కాన్సెప్ట్‌పై విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో సూచించారు. ప్రజల్లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు, సంతల్లో అవగాహన కల్పింపు, డోర్ టు డోర్ సమాచారం పంచడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.ఇదే సందర్భంగా, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఫైన్లు విధించవచ్చని ప్రజలకు తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచనలు అందించబడ్డాయి. శానిటేషన్ కార్యకలాపాల భాగంగా ఈ కార్యక్రమాలను ప్రతిరోజూ కొనసాగించాలని కూడా సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో శుభ్రత పట్ల అవగాహన పెంపొందించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎంపీటీసీల గౌరవ వేతనాలు చెల్లించాలి -గూడెం కొత్త వీధి ఎంపీటీసీల వినతి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 18:** గూడెం కొత్త వీధి మండల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో మండలానికి చెందిన ఎంపీటీసీలు గౌరవ వేతనాల విషయంపై గంభీరంగా స్పందించారు. ప్రభుత్వం తమకు 2024, 2025 ఆర్థిక సంవత్సరాల్లో గౌరవ వేతనం చెల్లించకపోవడాన్ని పతకంగా పేర్కొంటూ, ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు.ఎంపీటీసీ పదవి సామాన్య ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని, స్థానిక పరిపాలనలో శక్తివంతమైన భాగస్వాములని ఎంపీటీసీలు పేర్కొన్నారు. అయితే గత రెండు ఆర్థిక సంవత్సరాలుగా గౌరవ వేతనం మంజూరవకపోవడం తాము ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను తీవ్రతరం చేస్తోందని వారు తెలిపారు. వినతిపత్రంలో వారు పేర్కొన్నట్లు, ఆర్థిక సంఘం నుండి నిధులు ఎంపీటీసీలకు గౌరవ వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రతినిధులుగా పని చేస్తూనే ప్రభుత్వ విధానాల అమలుకు తోడ్పడుతున్న తమకు కనీస గౌరవ వేతనం అందించకపోవడం నిరాశాకరం అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి, ఎంపీటీసీల సేవలను గౌరవించి తక్షణమే వేతనాల చెల్లింపును ప్రారంభించాలని వారు కోరారు. ఎంపీటీసీ వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే వారి హక్కులు, గౌరవాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్,వైస్ ఎంపీపీ లోత దేవుడు, ఎంపీటీసీలు అంపురంగి బుజ్జిబాబు, రాజేశ్వరి, రాజులమ్మ, కిల్లో ఈశ్వరి,మొట్టడం సత్యనారాయణ, కొర్ర బీమారావు, లోవ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పలు చెక్ డ్యాములను పరిశీలించిన ఇంజినీరింగ్ అధికారులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో వ్యవసాయ సాగు కు అనుకూలంగా సాగునీటి ఇబ్బందులు రాకుండా ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఇరిగేషన్ డివిజన్ డిఈఈ జనార్ధన్ మండలంలో పలు చెక్ డ్యాములను, నిర్మాణంలో ఉన్న వాటిని పరిశీలించారు. బొడ్డుమాను పరిధి,నిట్ట మామిడి పాలెం, రాళ్లగడ్డ, కొత్తగూడెం,పెదవలస, అసరాడ గ్రామాలలో సాగునీటి వనరులను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి ఇరిగేషన్ ఏఈఈ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేసిన సీఐ వరప్రసాద్



గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై 18:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని జీకే వీధి పోలీస్ స్టేషన్ వద్ద సీఐ పి. వరప్రసాద్ తన పుట్టినరోజు వేడుకను సేవా కార్యక్రమంగా మార్చారు. ఈ సందర్భంగా ఆయన వికలాంగులకు సహాయంగా వీల్ చైర్లు పంపిణీ చేశారు.గాలికొండ పంచాయతీకి చెందిన ఒక వికలాంగునికి, అలాగే జీకే వీధి గ్రామానికి చెందిన మరో వికలాంగునికి వీల్ చైర్లు అందించారు. ఈ మంచి కార్యక్రమం స్థానికంగా హర్షాన్ని కలిగించింది. పుట్టినరోజును ఈ విధంగా సేవా దృక్పథంతో జరుపుకున్న సీఐ వరప్రసాద్‌ను స్థానికులు ప్రశంసించారు.ఇలాంటి పనులు ఇతరులకు ప్రేరణగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## వనగుమ్మ అంగన్వాడి కేంద్రంలో తనిఖీలు

- గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు ఎఫ్ ఆర్ ఎస్, ఈ కేవైసీ తప్పనిసరి.
- ముంచంగిపుట్టు ఐసిడిఎస్ సిడిపిఓ యు విమలకుమారి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్ జూలై 18.**మండలంలో గల వనగుమ్మ పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో ముంచంగిపుట్టు మండల ఐసిడిఎస్ సిడిపిఓ యు విమల కుమారి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా శు క్రవారం ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఎఫ్ ఆర్ ఎస్, ఈ కేవైసీ ఫోటో క్యాప్చర్ తప్పనిసరి చేయించుకోవాలని సూచించమన్నారు. సూపర్వైజర్ ఎస్ రాజేశ్వరి లబ్ధిదారుల ఆధార్ కార్డ్ తీసుకొనిఎఫ్ ఆర్ ఎస్, ఈ కేవైసీ చేసినట్లు ఆమె తెలిపారు. సెల్ సిగ్నల్ సరిగ్గా అందకపోడంతో కొంత కష్ట తరంగా మారిందని, లబ్ధిదారులు ఎఫ్ ఆర్ ఎస్ చేయించు కోవటం కోసం సిగ్నల్ సమస్యతో చాలా సమయం నిరీక్షించవలసి సమయం నెలకొందని ఆమె అన్నారు. ప్రతి లబ్ధిదారులు ఈకేవైసీ, పేస్ క్యాప్సర్ తప్పనిసరిగా చేయించుకుంటేనే ప్రభుత్వం పంపిణీ చేసే సరుకులు వస్తుందని ఆమె అన్నారు. అనంతరం సిడిపిఓ చేతుల మీదుగా టి హెచ్ ఆర్, బియ్యం పప్పు ఆయిల్ పాలు గుడ్డు లబ్దిదారులకు పంపిణీ చేశారు. తదనంతరం రంగబయలు పంచాయితీ లంగ్బాపోదోర్, చంపపుట్టు అంగన్వాడి సెంటర్లను ముమ్మరంగా తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సిహెచ్ స్వర్ణ, అంగన్వాడీ కార్యకర్త ఏం సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ,మోసం గ్యారెంటీ

## ఎర్రబొమ్మలలో కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సిపి వినూత్న నిరసన





**చింతపల్లి పెన్ పవర్ జూలై 18 :** చింతపల్లి మండలం ఎర్రబొమ్మల పంచాయతీలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ అనే వినూత్న నిరసనకార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పాంగి గణబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొరాబు అనూసదేవి, జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ లోతా పండయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా చేసిందేమీ లేదని, కేవలం సూపర్ సిక్స్, పథకాలలో పెన్షన్లు తప్ప ఏ ఇతర పథకాలను కూడా అమలు చేయలేదని వారు దుయ్యబట్టారు. ముఖ్యంగా, ఉచిత గ్యాస్ పథకం మండలంలో ఎవరికీ అందిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు.అలాగే తల్లికి వందనం కార్యక్రమం తమ అధినేత జగన్మోహన్ రెడ్డి ఒత్తిడి వల్లనే వచ్చిందని, అది కూడా కొంతమందికే పరిమితమైందని వారు ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో కరోనా వంటి మహమ్మారి విజృంభించినప్పటికీ, ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. గిరిజన ప్రాంతంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తమ ప్రభుత్వంపై నేడు విమర్శలు చేయడం సమంజసం కాదని, ప్రస్తుతం ఈ కార్యక్రమాలన్నీ నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలలోకి వెళ్లి, కూటమి ప్రభుత్వం చేస్తున్న కుటిల రాజకీయాలు, హామీల మోసాలను ప్రతి కుటుంబానికి తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని మండలంలో మొట్టమొదటిసారిగా ఎర్రబొమ్మల పంచాయతీలో నిర్వహిస్తున్నామని పాంగి గణబాబు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలకు. తెలియజేసి, ఎండగడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సుబ్బారావు, బాలరాజు, గంగన్నపడాలు, పరమేశ్వరావు, బాలరాజు వైస్ ప్రెసిడెంట్ సోమరాజుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, వారిని చైతన్యపర్చి, గంజాయిని నిర్మూలించేందుకు సాగును సమూలంగా నాశనం చేసాం







**విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూలై. 18 :**మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, వారిని చైతన్యపర్చి, మాదక ద్రవ్యాలపై పోరాటం చేసేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సంకల్పం" కార్యక్రమాన్ని జూలై 18న బొబ్బిలి టిబీఆర్ ఫంక్షన్ హాలు నందు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొ నగా, ప్రముఖ సినీ హీరో సుమన్ విశిష్ట అతిథి గా, స్థానిక ఎమ్మెల్యే ఆర్.వి.ఆర్.కె. కె.రంగారా వు మరియు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎ న్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్ర మాన్ని జ్యోతి ప్రజ్వలనం చేసి, విఘ్నేశ్వరుని ప్రార్థనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ మాట్లాడుతూ – మాదక ద్రవ్యాలను నియంత్రించాలనే లక్ష్యంతో గంజాయి పంటను సాగు చేయకుండా చట్టపరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. గిరి శిఖర ప్రాంతాల్లో 15,000 ఎకరాల్లో గంజాయి పంటను సాగు చేస్తున్నట్లుగా డ్రోన్స్ సహాయంతో గుర్తించి, పంటను ధ్వంసం చేసామన్నారు. పోలీసుశాఖ చేపడుతున్న నియంత్రణ చర్యలు ఫలితంగా నేడు 93 ఎకరాలకే గంజాయి సాగును పరిమి తం చేయగలిగానున్నారు. గంజాయి వ్యాపారా లు సాగిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు చేపడుతున్నామని, వారు సంపాదించిన అక్రమ ఆస్తులను కూడా సీజ్ చేసి, ప్రభుత్వ పరం చేస్తున్నామన్నారు. విశాఖ రేంజ్ పరిధిలో గంజాయి వ్యాపారాలతో అక్రమ ఆస్తులను కూడబెట్టిన 8మంది నిందితులకు చెందిన 9.20 కోట్ల ఆస్తులను ఇప్పటి వరకు సీజ్ చేసామన్నా రు. మాదక ద్రవ్యాల అలవాటుకు యువత దూరంగా ఉండాలని, బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని డిఐజి గోపీనాథ్ జట్టి యువతను కోరారు.ఈ సందర్భంగా సినీ హీరో సుమన్ మాట్లాడుతూ – యువతను మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండాను, వాటికి అలవాటు పడిన వారిని మాదక ద్రవ్యాలకు దూరం చేసేందుకు, వారిలో చైతన్యం నింపేందు కు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ 'సంకల్పం' కార్యక్ర మాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. సినిమాల్లో మంచి స్థితిలో ఉన్నపుడు తన తలరాత కారణంగా జీవితంలో అగాధంలో కూరుకొనిపోయానన్నారు. ఈ సమయంలో తాను కూడా మద్యంకు అలవాటుపడి, ఆత్మ హత్యకు ప్రేరేపితుడునయ్యానన్నారు. తన జీవితం ఎంతో ఉన్నతంగా ఉండాలని, తనకు మంచి విద్యను అందించి, కరాటే, భగవద్గీత వంటివి నేర్పించి, మంచి జీవితాన్నిచ్చిన తన తల్లిదండ్రులకున్న మంచి పేరును చెదగొట్టకూడ దని, జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు పోరాటం చేయాలని నిర్ణయించుకొన్నానన్నారు. మెల్లగా చెడు అలవాట్లు నుండి బయటపడి, అభిమానుల ఆశీస్సులతో మంచి నటుడిగా నిలదొక్కుకోగలిగానన్నారు. వ్యసనాలకు బానిసలైతే కుటుంబ సభ్యులకు భారంగా మిగులుతామన్నారు. కావున, ప్రతీ ఒక్కరు మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చెయ్యాల న్నారు. తోటి స్నేహితుల ఒత్తిడి, ప్రోత్సాహాలకు లొంగిపోకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, జిల్లా పోలీసులు చేపడుతున్న 'సంకల్పం' కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని సిని హీరో సుమన్ యువతకు పిలుపునిచ్చారు.బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి. ఎస్.ఆర్.కె.కె. రంగారావు మాట్లాతూ – సమా జంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియో గం వలన చాలా కుటుంబాలు, యువత నాశన మవుతున్నారన్నారు. సమాజానికి హాని కలిగించే మాదకద్రవ్యాల నియంత్రణ, నిర్మూల నకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తున్నాయన్నారు. జిల్లా పోలీసుశాఖ యువ తలో చైతన్యం తీసుకొని వచ్చేందుకు మంచి ఉద్దేశ్యంతో మన రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా జిల్లాలోనే 'సంకల్పం' కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతీ ఒక్కరూ ధృడ సంకల్పంతో పనిచేసి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా, అమ్మకం, వినియోగం గురించి ఏదైనా సమాచారం తెలిస్తే సమాచారంను పోలీసు వారికి అందించాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు తనవంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – సమాజంలో యువత పాత్ర క్రియాశీలకమైనదన్నారు. కళాశాలల్లో చేరిన తరువాత యువతపై తల్లిదండ్రుల ప్రత్యక్ష పర్యవేక్షణ కొరవడుతుందని, కొత్తగా ఏర్పడిన స్నేహితులు, పరిచయాలతో యువతను ప్రక్క దారి పట్టించే అవకాశం ఉంటుందన్నారు. డ్రగ్స్ సరదాగా తీసుకున్నపుడు ప్రారంభంలో తాత్కాలికంగా ఆనందాన్ని ఇచ్చినప్పటికీ, తరువాత కాలంలో సరదా, అలవాటుగా, వ్యసనంగా మారుతుందన్నారు. స్నేహితుల ఒత్తిడితో డ్రగ్స్ తీసుకోవడం శృతిమించితే, ప్రాణాలు కోల్పోవలసి వస్తుందన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తులు శారీర కంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందు లు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. అంతేకా కుండా, మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారు తమ ఆర్థిక అవసరాల కొరకు అప్పులు చేస్తూ, వాటిని తీర్చేందుకు చిన్న చిన్న దొంగతనాలకు పాల్పడుతూ, పోలీసులకు చిక్కి, న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ, తమ జీవితాలను జైళ్ళలో గడుపుతున్నారన్నారు. నేరస్థులుగా మారిన వారిపై రౌడీ షీట్స్ తెరిచి పోలీసు నిఘా ఉంటుందని, వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయటపడు తుందని, తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతారన్నారు. అంతేకాకుండా, గంజాయి కేసుల్లో నిందితులుగా పట్టుబడితే 20సం.లు వరకు జైలుశిక్ష పడే అవకాశం కూడా ఉందన్నారు. ఇది హత్య కేసుల్లో విధించే శిక్ష కంటే పెద్ద శిక్షని, జీవిత ఖైదు విధించిన వ్యక్తి 14సం.లు జైలుశిక్ష మాత్రమే అనుభవిస్తే, ఎన్.డి.పి.ఎస్. కేసుల్లో ఇరుకున్న వారికి గరిష్టంగా 20సం.లు వరకు శిక్ష విధించే అవకాశం ఉంటుందంటే, గంజాయి ఎంత తీవ్రమైన నేరమన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. 'సంకల్పం' కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా 800 స్కూల్స్ మరియు కాలేజీలలో ఉన్న 70 వేలమంది విద్యార్థులకు, గ్రామాల్లో ఒక లక్ష 80 వేలు మంది ప్రజలకు యాంటి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలియజేశారు.సంకల్పం కార్యక్రమాన్ని ప్రారంభ సూచకంగా విశాఖరేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, సినీ హీరో సుమన్, బొబ్బిలి ఎమ్మెల్యే సంకల్పం బెలూన్ ఎగుర వేసారు. మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను తెలియపరుస్తూ జిల్లా పోలీసుశాఖ రూపొందిం చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషను, ప్రదర్శించిన వీడియోలు విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేసాయి. మాదక ద్రవ్యాలను నియంత్రించుటలో భాగంగా కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం, స్థానిక ఇన్స్పెక్టరు వారితో యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేసారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తమ చుట్టూ ఉన్న వారిని కూడా మాదక ద్రవ్యాలకు దూరం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని విద్యార్థులతో బొబ్బిలి డిఎస్పీ భవ్యారెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల విద్యార్థులను డ్రగ్స్ వినియోగం, కలిగివున్న వారి సమాచారంను అందించేందుకు కళాశాల్లో డ్రాప్ బాక్సు లను జిల్లా పోలీసులు ఏర్పాటు చేసారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లోను, పబ్లిక్ ప్లేసెస్ లోను డ్రాప్ బాక్సులను ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.అనంతరం, విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, సినీ హీరో సుమన్ కళాశాలకు డ్రగ్స్ పట్ల అవగాహన కలిగిన కళాశాలగా ధృవపరుస్తూ సర్టిఫికేటును కళాశాల యాజమాన్యంకు అందజేసారు. కాకర్ల గాంధీ మాస్టారు గంజాయికి దూరంగా ఉండాలని ఆలపించిన గీతం, మల్టీ టేలంట్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ విద్యార్థులను, ఆహ్వానితులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈగల్ టోల్ ఫ్రీ నంబరు 1972 వాల్ పోస్టర్ను డీఐజీ గారు ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ భవ్యారెడ్డి, బొబ్బిలి సిఐ కే.సతీష్ కుమార్, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావు, భోగాపురం రూరల్ సిఐ జి. రామకృష్ణ, ఎస్బీ సిఐ ఎవి లీలారావు, ఇతర పోలీసు అధికారులు, బొబ్బిలి ప్రముఖు లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలి

- విశాఖపట్నం రేంజ్ డిఐజీ గోపినాథ్ జెట్టి,





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జులై 18 :**విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ, ఐపీఎస్ గారు జూలై 18న బొబ్బిలి సబ్ డివిజినల్ పోలీసు కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి, తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరియు ఇతర పోలీసు అధికారులు రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి కి స్వాగతం పలకగా, డీఐజీ గోపీనాథ్ జట్టి పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం, సబ్ డివిజినల్ పోలీసు కార్యాలయాన్ని ప్రాంగణంను పరిశీలించి, సబ్ డివిజనల్ పోలీసు కార్యాల యంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం, పోక్సో, ఎస్సీ మరియు ఎస్టీ కేసుల సిడి ఫైల్స్ ను పరిశీలించి, ఆయా గ్రేవ్ కేసుల్లో దర్యాప్తును నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయాలని, నిందితులపై చార్జిషీట్లును దాఖలు
చేయాలని ఆదేశించారు. గంజాయి నియంత్రణ కు కఠిన చర్యలు చేపట్టాలన్నారు.సబ్ డివిజను పరిధిలోని వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన గంజాయి కేసుల్లో ప్రధాన మూలాలను గుర్తించి, వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాల న్నారు. గంజాయి నియంత్రణకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల పనితీరును, సబ్ డివిజను లోని ప్రధాన శాంతిభద్రతల విషయాలను డిఎస్పీని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిఎస్పీ భవ్యారె డ్డిని విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ఆదేశించారు.ఈ వార్షిక తనిఖీల్లో రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి వెంట జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, బొబ్బిలి డీఎస్పీ జి.భవ్యరెడ్డి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి బాబుశాలలో ఆకస్మిక తనిఖీలు

- చిన్నారులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- పంచాయతీ పరిధిలో గల అభివృద్ధి పనులపై సమీక్ష.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 18.**అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ ముంచంగిపుట్టు మండల పరిధిలో గల ఐవిఆర్ఎస్ గ్రామమైన బాబుశాల ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పలు గృహాలను సందర్శించి గృహాల చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలని పారిశుద్ధ్యంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యంగా చిన్నారుల సోకే వ్యాధుల పట్ల తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పి4 కార్యక్రమం గురించి వివరించారు. త్రాగు నీరు స్వర్ణ పంచాయితీ ఆన్లైన్ పోర్టల్ ఇంటి పన్ను వసూలపై పలు సూచన సలహాలు అందించారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయం మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధిపనుల పై ఆరాతీశారు. పంచాయతీ పరిధిలో ప్రతి కార్యదర్శి పారిశుద్యా పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని అన్నారు. పంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండాలని వర్షాకాలం నేపథ్యంలో అప్రమంతగా ఉండి పంచాయతీ ప్రజలకు సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి ఇన్చార్జి అధికారి వి సూర్య నారాయణమూర్తి, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి వి చిన్నాన్న, పంచాయతీ కార్యదర్శులు సింహాచలం, సోమేశ్వరరావు, సత్య రంజన్, ప్రవీణ్ వివిధ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# అధికార యంత్రాంగం ఎస్ సిల ఆర్థిక అభ్యున్న తికి కృషి చేయాలని షెడ్యూల్డ్ కులాల రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పక పాటించాలి





- ఎస్ సి, ఎస్ టి అట్రాసిటి యాక్ట్ ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలి
- షెడ్యూల్డ్ కులాల అభ్యున్నతికి అధికారులు కృషి చేయాలి
- జాతీయ ఎస్ సి కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ .

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 18 :** అధికార యంత్రాంగం ఎస్ సిల ఆర్థిక అభ్యున్న తికి కృషి చేయాలని జాతీయ ఎస్ సి కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ కోరారు. శు క్రవారం సాయంత్రం జిల్లా కలక్టర్ సమావేశ మందిరంలో ఎస్ సిల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతి పై జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు రామచందర్ మాట్లాడుతూ ఆర్టికల్ 338 ప్రకారం ఎస్ సి, ఎస్ టిలకు రావలసిన ప్రయోజనాలను డా. బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచా రన్నారు. జిల్లాలో ఉన్న 44 శాఖల అధికారులు ఎస్ సి లకు న్యాయం, మేలు చేసే దిశలో పని చేయాలన్నా రు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎస్ సిల కోసం పూచి కత్తు లేకుండా 5 కోట్ల వరకు ఋణాలను 50 శాతం సబ్సిడీ ఇచ్చి స్వయం ఉపాధి పథకాలు అందిస్తున్నారన్నారు. బ్యాంకర్లు, అధికారులు ఎస్ సి, ఎస్ టి లలో స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పించి వారికి రావలసిన ఋణాలు, ఉపాధి, ఉద్యోగాలు, ప్రమోషన్లు కల్పించాలన్నారు. కమిషన్ కు జ్యూడిషరీ అధికారాలు ఉంటాయని గుర్తించి పనిచేయాలన్నారు.

సమీక్షా సమావేశంలో ముందుగా జిల్లా కలక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లాలో ఎస్ సి లకు జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వసతి గృహాలు, పాఠశాలలు, ఎంతమంది ఎస్ సి పిల్లలు చదువుతున్నారు, జనాభా, ఇళ్ళ స్థలాలు కేటాయింపు, ఇళ్ళ మంజూరు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను కమిషన్ కు వివరించారు. ఎస్ టి అట్రాసిటి కేసులు, తీసుకుంటున్న చర్యలను పోలీసు కమీషనర్ శంఖ బ్రత భాగ్చి వివరించారు.

అనంతరం రామచందర్ సమీక్ష చేస్తూ ఫిర్యాదు రాగానే పోలీసులు సకాలంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. ఒత్తిడులకు లొంగకుండా కమిషన్ దృష్టికి రాకముందే కేసులు పరిష్కరించాలన్నారు. కమిషన్ దృష్టికి వస్తే ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని పోలీసు అధికారులకు తెలిపారు. అట్రాసిటి కేసులకు సంబంధించిన ఆర్థిక సహాయం త్వరితగతిన అందజేయాలన్నారు. జిల్లాలో బాక్ లాగ్ పోస్టులు మూడు నెలలో భర్తీ చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి సూచించారు. ఆంధ్ర యూనివర్సిటి లో గత నాలుగు సంవత్సరాలుగా బాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో కమిషన్ అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలలులో భర్తీ చేసి నివేదికను కమిషన్ కు పంపాలని ఆంధ్ర యూనివర్సిటి రిజిస్ట్రారుకు సూచించారు. ఎస్ సి లకు ఎపిఐఐసి ద్వారా ప్లాట్లు, పరిశ్రమల ఏర్పాటుకు ఋణాలు మంజూరు చేయాలన్నా రు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం 5 కోట్ల వరకు పూచీ కత్తులేని ఋణాలను అందిస్తున్నదని, బ్యాంకర్లు ఈ ఋణాలు ఎస్ సిలకు కూడా అందేలా చర్యలు తీసుకోవాలని, బ్యాంకుల ద్వారా ముద్ర, స్టార్టప్ ఇండియా, ఎంఎస్ఎంఇ ఋణాలు ఎంత మేరకు ఇచ్చారో 15 రోజులలు లోపు నివేదిక పంపాలని ఎల్ డిఎంను ఆదేశించారు. ముందుగా కలక్టరేట్ కు చేరుకున్న కమిషన్ సభ్యుడు రామచందర్ కు జిల్లా కలక్టర్ హరెంధిర ప్రసాద్, పోలీసు కమీషనర్ శంఖ బ్రత భాగ్చి పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎస్ సిల నుండి పిటిషన్లు స్వీకరించారు.

ఈ సమీక్ష సమావేశంలో నేషనల్ ఎస్ సి కమిషన్ డైరెక్టర్ డా. జి.సునీల్ కుమార్ బాబు, డిసిపిలు అజిత, మేరీ ప్రశాంతి జిల్లా రెవిన్యూ అధికారి భవాని శంకర్, సాంఘిక సంక్షేమ ఉప సంచాలకులు రామారావు, కమిషన్ అధికారులు నవీన్, వరప్రసాద్, క్రాంతి కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైడే - ఫ్రైడే వ్యాధులను వ్యక్తిగత పరిశుభ్రతతోనే నివారించవచ్చు





**ములగాడ, పెన్ పవర్,జూలై 18 :**జీవీఎంసీ 58వ వార్డు కోడిపందాలదిబ్బలో శుక్రవారం మల్కాపురం ఏరియా మలేరియా విభాగం ఆధ్వర్యంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధు లుగా మల్కాపురం మలేరియా ఏరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్, జిల్లా మలేరియా విభాగం హెల్త్ సూపర్ వైజర్ సూర్యనారాయ ణలు పాల్గొని మాట్లాడుతూ డెంగ్యూ, మలేరి యా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధులను వ్యక్తిగత పరిశుభ్రతతోనే నివారించవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రతే తమ ఆరోగ్యానికి భద్రత అనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అందుకు అనుగుణంగా తమ ఇంటితో పాటు ఇంటి చుట్టుపక్కల పరిసరా లను కూడా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవా లని సూచించారు. దోమల నియంత్రణకోసం శ్రమిస్తున్న అధికార యంత్రాంగానికి ప్రజలంతా సహరించాలని పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవటంతో పాటు ఇంటిలోని ట్యాంకులు, కుండీలను వారానికి ఒకరోజు శుభ్రపర్చడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవ చ్చన్నారు.

ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్ వైజర్ దుల్లా శ్రీనివాసరావు తదితరులతో పాటు సచివాలయ హెల్త్ సెక్రటరీలు, శానిటరీ సెక్రట రీలు, మేస్త్రిలు, ఆశా కార్యకర్తలు మలేరియా సిబ్బంది, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## పాల్తేరు గ్రామంలో ఇంటింటికి తొలి అడుగు సుపరిపాలన





**పాయకరావుపేట పెన్ పవర్ జూలై 19 :** అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పిఎసిఎస్ చైర్మన్ దేవవరపు రాజాబాబు సూచనలతో ఏడాది కాలంలో తెలుగుదేశం పార్టీ సాధించిన విధి విధానాలను ప్రజలకు తెలియజేస్తూ వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకొని టిడిపి యాప్ ద్వారా ప్రభుత్వానికి తెలియ చేయటానికి శుక్రవారం కడింపల్లి కన్నారావు, అనిశెట్టి సూరి, కడింపల్లి చిన్న నేతృత్వంలో కరపత్రం పంపిణీ చేస్తూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

**గుమ్మలక్ష్మీపురం జులై 18.పెన్ పవర్.**మండలంలోగల ఎల్విన్ పేట గ్రామంలో శుక్రవారం నాడు మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.ముందుగా టీడీపీ నాయకులు,గ్రామస్తులు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని,ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం,మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం.ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తాం అని తెలియజేశారు.కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్,వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కడ్రక కళావతి,ట్రైకర్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య,కూటమి నాయకులు పాడి సుదర్శన్ రావు,పోలూరు శ్రీనివాసరావు,దామోదర్ రావు,లక్ష్మణరావు,వెంపటాపు భారతి,నిమ్మక సింహాచలం,దివాకర్, దొరబాబు,చిన్నా,బాల, నాగమణి,కృష్ణ పండా,వెంకట్రావు,దాసు,ధర్మరావు,రమేష్,జానకి,రామరావు,సీబేశ్వరరావు,సుందర్ రావు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## గ్రామీణ పశుసంవర్ధక యూనిట్ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం జూలై 18. పెన్ పవర్.** మండల కేంద్రం,భద్రగిరి లో ఆర్ ఐ డి ఎఫ్ నాబార్డ్ నిధులతో 26.50 లక్షలు అంచనా విలువతో నూతనంగా నిర్మించిన గ్రామీణ పశుసంవర్ధక యూనిట్ కేంద్రాన్ని శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభోత్సవం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువుల ఆరోగ్య సంరక్షణ కొరకు ఈ పశుసంవర్ధక కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని,పాడి రైతులు ఈ కేంద్రం యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పశు వైద్యాధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మన్మధరావు,కురుపాం ఏడి సిహెచ్ దినాకుమార్,పశువైద్యాధికారి పి లక్ష్మణరావు,రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్,ఏఎంసి చైర్ పర్సన్ కళావతి,ట్రైకర్ బోర్డు డైరెక్టర్ లావణ్య,మండల కన్వీనర్ నరేష్,నాయకులు పాడి సుధా,భారతమ్మ,ఎంపీడీవో త్రివిక్రమరావు,పేరా సిబ్బంది,ఏ హెచ్ ఏ సిబ్బంది,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంజేరు వ్యవసాయ సొసైటీకి నూతన పాలకవర్గం ఎన్నిక.. ఘనంగా సత్కరణ





**కాజులూరు,జూలై 18 పెన్ పవర్:** కాజులూరు మండల పరిధిలోని మంజేరు గ్రామంలోని వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘం (పిఏసిఎస్) నూతన పాలకవర్గం శుక్రవారం ఏర్పడింది. గండి ధనరాజు (శివ) నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించగా, కోమలి శ్రీనివాస్, దున్న మోహన్ సభ్యులుగా ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమాన్ని సొసైటీ సీఈవో పుణ్యమంతుల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వారు రిజిస్టర్ పుస్తకంలో సంతకాలు చేసి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జల్లి సత్యనారాయణ, మంజేరు ఎంపీటీసీ గండి మణికంఠ, జనసేన యువ నాయకులు దేగల సతీష్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులను స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున హాజరై సత్కరించారు.వారిని పుష్పగుచ్ఛాలు, సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శీల నల్లమిల్లి రామారెడ్డి, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ , దడాల నాగార్జున,మాజీ ఎంపీటీసీ, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు యర్రంనీడి గోవిందు,పుణ్యమంతుల గంటయ్య,గండి వేణు, మాజీ సర్పంచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రసంగించిన దేగల సతీష్ మాట్లాడుతూ, నూతన పాలకవర్గం ఎంపిక రాష్ట్ర మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ వారి తండ్రి సత్యం ఆశీస్సుల వలన సాధ్యమైందని అన్నారు. మంజేరు సొసైటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నుంచి పూర్తిగా సహకారం అందుతుందని తెలిపారు. అలాగే గ్రామంలోని నక్క తిప్ప ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యపై చర్యలు తీసుకొని, రాగానే రహదారి నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు.చైర్మన్ గండి ధనరాజు మాట్లాడుతూ, "సొసైటీ చైర్మన్ పదవి ఒక పదవి మాత్రమే కాకుండా సేవకు ఓ వేదిక" అని చెప్పారు. ప్రస్తుతం సొసైటీ ద్వారా రూ.6.50 కోట్లు టర్నోవర్ జరుగుతుందన్నారు, ఈ మొత్తాన్ని మరింత పెంచే దిశగా పాలకవర్గం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. రైతన్నకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, వ్యవసాయ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు.ఇక గ్రామంలోని తాగునీటి సమస్యను సైతం మాజీ సర్పంచ్ జల్లి సత్యనారాయణ ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు,గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలు జోలికి వెళ్లొద్దు

## గంగవరం ఎస్సై వెంకటేష్

**గంగవరం, పెన్ పవర్, జూలై 18:** యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దని గంగవరం ఎస్సై వెంకటేష్ సూచించారు శుక్రవారం మండల కేంద్రమైన గంగవరంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రైనీ ఎస్సై రామకృష్ణ తో కలిసి విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను వివరించారు. అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు . బాలికల రక్షణ కోసం ఏర్పాటుచేసిన ఫోక్స్ చట్టం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యం మూర్తి, ఆర్ వరలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు కూలిన ట్రాన్స్ఫార్మర్

## వెంటనే స్పందించిన ట్రాన్స్కో అధికారులు



**ఏలేశ్వరం,పెన్ పవర్, జూలై 18:** పట్టణంలోని యర్రవరం వెళ్లే రోడ్లో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన వర్షం ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి.ఒక విద్యుత్ స్తంభానికి బిగించిన ట్రాన్స్ఫార్మర్ ఈదురు గాలులు దెబ్బకు కింద పడింది. దీంతో ట్రాన్స్ఫార్మర్‌కు లింక్ చేయబడ్డ ఐదు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి.విషయం తెలుసుకున్న స్థానిక ఏపీ ట్రాన్స్ కో అధికారులు,ఘటన స్థలానికి వచ్చి యుద్ధ ప్రాతిపదిగిన విరిగిన విద్యుత్ స్తంభాలు స్థానే కొత్తస్తంభాలను నిలబెట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.దీంతో ఏపీ ట్రాన్స్కో అధికారులపై స్థానికులు ప్రశంసల వర్షం కురిపించారు.

# ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు చేపట్టండి

## ఎంపీడీవో లక్ష్మణరావు

**గంగవరం, పెన్ పవర్, జూలై 18:** గ్రామస్థాయిలో ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని సక్రమంగా అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టా లని ఎంపీడీవో లక్ష్మణరావు కార్యదర్శులకు సూచించారు. సాసా కార్యక్రమంలో భాగంగా ఈనెల 19న ప్రతి పంచాయతీ పరిధిలోని ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు అలాగే ప్రతి వార్డులో నూ గోనె సంచులను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను ఆ సంచల్లో వేసే విధంగా గ్రామస్తులను చైతన్య పరచాలని ఆయన సూచించారు.

# నెల్లిపాకలో సూపరిపాలన తొలి అడుగు ప్రచారం



**ఎటపాక ,పెన్ పవర్, జూలై 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా తెలుగు యువత నలజాల. శ్రీకాంత్, యూనిట్ ఇంచార్జ్ ఏలూరి.వెంకన్నల ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల.శిరీష దేవి భాస్కర్ల ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు, రాష్ట్ర ప్రభుత్వం సూపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను చేరవేస్తూ ప్రజల మన్నలను పొందుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లిపాక 281.282 బూత్ పరిధిలోని కరపత్రాలను అందచేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రెడ్డి. రామకృష్ణ నాయుడు, గ్రామ కమిటీ సెక్రటరీ నరేష్ గుప్తా, బూత్ కమిటీ కన్వీనర్ గడేశీల. శ్రీను, బూత్ ఇంచార్జ్ ఏలూరి. రవీంద్రనాథ్ ఠాగూర్, గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ దుద్దుకూరి.నగేష్, ప్రైమరీ స్కూల్ విద్య కమిటీ చైర్మన్ గద్దల. ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి సారె సమర్పించిన గ్రామస్తులు



**ఎటపాక ,పెన్ పవర్, జూలై 18:** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో కొలువై ఉన్న ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి నెల్లిపాక గ్రామ మహిళలు ఆషాఢ మాసన్నీ పురస్కరించుకుని గ్రామదేవత ముత్యాలమ్మ తల్లికి సారె సమర్పించారు, అమ్మవారికి సమర్పించిన సారె పుట్టింటి సారెగా సమర్పించారు,అమ్మవారికి డోలు సన్నాయి వాయిద్యాలతో గ్రామ వీధుల్లో ర్యాలీగా బయలుదేరి ప్రతి మహిళా భక్తురాలు వారి వారి ఇంటి నుంచి అమ్మవారికి సారె చీరతో పాటు పసుపు కుంకుమ పండ్లు ఫలాలను అందజేశారు, శుక్రవారం రోజున అమ్మవారికి పూజలో భాగంగా శాకాంబరి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు, ప్రతి సంవత్సరం అమ్మవారి యొక్క ఉత్సవాలను అంగరంగ వైభవంగా గ్రామస్తులు జరుపుకుంటారని, అదేవిధంగా అమ్మవారికి నిత్యం పూజలు జరుగుతాయని తెలిపారు, అమ్మవారి కార్యక్రమానికి సమరసత సేవ ఫౌండేషన్ మహిళా విభాగం వారు పాల్గొని జై మాత జై జై మాత అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పుట్టి .రమేష్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు, సమర శత సేవ ఫౌండేషన్ మహిళలు, మహిళా భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి

## -సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కిర్లంపూడి, పెన్ పవర్,జూలై 18:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి కిర్లంపూడి మండలం టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు,కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు కుర్ల చినబాబు,జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలతా రాంబాబు,తూము కుమార్,కాళ్ళ వెంకటేష్,నీటి సంఘం అధ్యక్షులు తూము శ్రీరామమూర్తి,మద్దాల మణికంఠ స్వామి,ఆళ్ల శ్రీమన్నారాయణ,పలువురు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఎమ్మెల్యే నెహ్రూ ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, యువనేత నారా లోకేష్ ఆదేశాలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతు న్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు,వీరంరెడ్డి కాశిబాబు, కంచుమర్తి రాఘవ,బొదిరెడ్ల సుబ్బారావు,బొడ్డేటి సుమన్,ఎడ్ల మురళీకృష్ణ,, మాదిరెడ్డి సూరిబాబు,గండే రాయుడు, బేతాళ బాబ్జి,ఎరికిరెడ్డి బాబ్జి, కందా సత్యానందం,అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి పాలన సమపాళ్ళలో సంక్షేమం, అభివృద్ధి

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 18:** కూటమి ఏడాది పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి, సంతోషం కనబడుతున్నాయని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి ఆరా తీశారు. ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాయన్నారు. సమస్యలు ఏమన్నా ఉంటే తెలియజేయాలని కోరారు. తల్లికి వందనం, మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలు పట్ల మహిళలు ఎమ్మెల్యే బండారు వద్ద ఆనందాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే బండారు వారితో అన్నారు. సంక్షేమంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సైతం వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

# ఎట్టకేలకు ప్రభుత్వ కార్యాలయాల మార్గాలకు విముక్తి



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 18:** ఎట్టకేలకు ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల మధ్య మార్గాలకు సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో విముక్తి కలగనుంది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.17 లక్షలతో రెవెన్యూ ప్రాంగణంలో నుండి మూడు విభాగాలుగా రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. రహదారుల అభివృద్ధి ద్వారా గత కొన్నేళ్లుగా రెవెన్యూ ప్రాంగణాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయని హర్షధ్వానాల మధ్య ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, ఆలమూరు డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, ఎంపీడీవో ఏ.రాజు, తాహాసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, సబ్ రిజిస్టర్ సరోజినీ కుమారి, ఏపీఓ అరుణ కుమారి, సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదల సత్తిబాబు, నాగేశ్వరరావు, సొసైటీ చైర్ పర్సన్ వంటిపల్లి సతీష్, కూటమి నేతలు అయినవిల్లి సత్తిబాబు గౌడ్, రామానుజుల శేషగిరిరావు, ఈదల నల్లబాబు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంపీడీవో రాజును అభినందించిన అంగన్వాడీల మండల సంఘం

**ఆలమూరు, పెన్ పవర్,జూలై 18:** స్థానిక మండలానికి ఇంచార్జ్ డిఎల్పిఓ, ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఏ.రాజుకు ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమాల్లో అందించిన ఉత్తమ సేవలకు గాను అవార్డ్ పొందిన విషయం విధితమే. దీంతో శుక్రవారం మండల అంగన్వాడీల సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో రాజుకి పూలమాలలు వేసి, దుస్సాలువా కప్పి, అభినందించి ఘనంగా సత్కరించారు. అలాగే మరిన్ని విశిష్ట సేవలు అందిస్తూ ఉత్తమ శ్రేణితో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సరోజినీ రాణి, లక్ష్మి కుమారి, సూర్యకుమారి,రామలక్ష్మి, ఆనందకుమారి, వరలక్ష్మి, మణి, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# లింగంపర్తి ఎరువుల దుకాణంపై విజిలెన్స్ దాడులు





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 18:** మండల పరిధి లో లింగంపర్తి గ్రామంలో ఎరువుల దుకా ణంపై గురువారం రాత్రి విజిలెన్స్ అధికా రులు దాడులు నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికా రులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల నాణ్యతను తనిఖీలో బాగంగా ఏలేశ్వరం మండలంలో లింగపర్తి గ్రామంలో శ్రీ కనకవ ుహాలక్ష్మి ఎరువులు, జనరల్ స్టోర్స్ వ్యాపారం నిర్వహిస్తున్న ఎరువులు విత్తనాలు, పురగు మందులను ఆకస్మికం గా తనికీలు నిర్వహించారు. తనిఖీల్లో ఎరువులలో నిల్వల వత్యాసాలను గుర్తించి, సరియైన ఫామ్ 'O' లు లేవని నిర్ధారించి 15,63,200 రూపాయల విలువ గల స్టాకు 66.5 మెట్రిక్ టన్నులును తదు పరి ఆదేసాలు వచ్చే వరకూ సరుకు అమ్మరాదని సూచించారు. సుమారు 1,18,513 రూపాయల స్టాకు 15.725 మెట్రిక్ టన్నుల నందు వ్యత్యాసా లకు గాను సదరు డీలరు పై 6ఎ కేసు నమోదు చేశారు. సరియైన పీసీలు లేని కారణంగా పురుగు మందులకు సంబంధించి 2,12,100 రూపాయల విలువైన 128 లీటర్ల పురుగు మందుల అమ్మకా లను నిలిపి వేయడమైనది. ఈ తనికీలో వ్యవసాయ ుశాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు సాంసి, విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెం ట్ సీఐ శివ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి నరసింహం, వ్యవసా య విస్తరణ అధికారి సత్యదుర్గ, రాజకుమార్, మణికంఠ లు పాల్గొన్నారు.




# వచ్చారు.. తిన్నారు వెళ్లారు



## ప్రాథమిక పాఠశాల విద్యార్థుల పరిస్థితి

వై రామవరం, పెన్ పవర్, జూలై 18: ప్రాథమిక స్థాయిలో విద్యాబుద్ధులు నేర్చుకోవలసిన విద్యార్థులు బడికి వచ్చారు, తిన్నారు, వెళ్లారు అనే చందంగా పరిస్థితులు ఉన్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోనికి వెళితే మండలంలో ఉన్న దేవరమడుగుల మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న సంఘటన ఇది. ఈ పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు 82 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండడంతో కాపలా కాస్తున్నారే తప్ప విద్యాబుద్ధులు నేర్పించిన పరిస్థితులు లేవని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేవారని, ఇద్దరు ఉపాధ్యాయులు బిఈడి ట్రైనింగ్ కోసం వెళ్లినట్లు తెలిసిందని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే దీని అంతటి కారణమని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని, నిబంధనలు విధించే అధికారులకు పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నారా,లేదా, అని పర్యవేక్షించడంలో విఫల మయ్యారని ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను గాలిలో దీపంలా అధికారులు వదిలేసారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇకనైనా అధికారులు స్పందించి తమ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై వై రామవరం ఎంఈఓ కే తాతబ్బాయి దొరను వివరణ కోరగా ఆ పాఠశాలలో ఐదు ఉపాధ్యాయులు ఉండాలని, గత సంవత్సరం వరకు ముగ్గురు ఉపాధ్యాయులే ఉండేవారని, ఇద్దరు ఉపాధ్యాయులు బిఈడి ట్రైనింగ్ కోసం వెళ్లడంతో ఒక్కరే ఉపాధ్యాయుడు మిగిలారని తెలిపారు. డీఈఓ ఆదేశాల మేరకే ఇద్దరు ఉపాధ్యాయులను బీఈడీ ట్రైనింగ్ పంపించడం జరిగిందని తెలిపారు. ఎంఈఓ 2 లేకపోవడంతో పర్యవేక్షణలో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు.

## కొమ్ము రాంబాబు స్వగృహానికి విచ్చేసిన బొత్సా



మండపేట. పెన్ పవర్. జూలై 18 :వైసిపి ఉభయ గోదావరి జిల్లా ల రీజనల్ కో ఆర్డినేటర్ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండపేట లోని గాంధీనగర్ ఒకటవ వీధిలో వున్న వైసిపి నేత, ఓం జ్యూలరిస్ అధినేత కొమ్ము రాంబాబు స్వగృహానికి శుక్రవారం విచ్చేశారు. చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి ఆయనకు స్వాగతం పలికారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం లో సూర్య కన్వర్షన్ లో అనంతరం అక్కడకు కూత వేటు దూరం లో ఉన్న రాంబాబు ఇంటికి విచ్చేశారు. ఓం సిటీ అధినేతలు కొమ్ము రాంబాబు పతివాడ రమణ లు బొత్స కు దగ్గరి బంధువులు. దీంతో ఆయన ఇక్కడకి విచ్చేశారు. ఈ సందర్భంగా కొమ్ము రాంబాబు పతి వాడ రమణ లు ఆయనకు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. రాంబాబు మాతృ మూర్తి ను ఆయన పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి నూతనంగా ఓం సిటీ లో నిర్మిస్తున్న గృహ ప్రవేశానికి విచ్చేయాలని కోరారు. వస్తానని చెప్పారు. జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి , మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు , రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వేగుళ్ల పట్టాభిరామయ్యా చౌదరి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ తదితరులు బొత్స సత్యనారాయణ వెంట ఉన్నారు.



# వ్యక్తిగత విమర్శలు మానుకొని అభివృద్ధి కోసం ముందుకు రావాలి

## టిడిపి నేతలపై వైఎస్సార్ పార్టీ మండిపాటు

చింతూరు, పెన్ పవర్, జూలై 18: చింతూరు మండల టిడిపి నాయకులు ఇటీవల రెండు ప్రెస్‌మీట్‌లు నిర్వహించి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు లపై చేసిన విమర్శలు శోచనీయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయలేక, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. వారు పేర్కొన్న వివరాల ప్రకారం, చింతూరు మండలంలో టిడిపి రెండు గ్రూపులుగా విడిపోయి పార్టీ అధ్యక్ష పదవుల కోసం పరస్పర విమర్శలు చేసుకుంటూ, వైసీపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఎంత విమర్శలు చేసినా ప్రజలు చూసేది అభివృద్ధి. మీరు గత సంవత్సరం నుంచి ఏమి అభివృద్ధి చేశారో చెప్పండి అంటూ సవాల్ విసిరారు. పెన్షన్ల అంశంలోనూ టిడిపిని తప్పుబట్టారు. కొత్త పెన్షన్లను ఇవ్వకపోవడమే కాక, పాత పెన్షన్లను సైతం తొలగించారు. కాళ్ళ వాపు వ్యాధి బాధితుల విషయంలో కూడా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. హాస్పిటల్ రికార్డుల్లో నమోదు లేనందువల్లే ఆ వ్యక్తికి సాయం అందలేదు. మేము టిడిపికి చెందిన ఓ కార్యకర్తకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించాం. అది పక్షపాతం ఎలా అవుతుంది అని ప్రశ్నించారు.

పోలవరం నష్టపరిహార విషయాన్ని ప్రస్తావిస్తూ, మీరు చెబుతున్న 813 కోట్లు ఎక్కడ ఖర్చయ్యాయో చూపించండి. మన మండలానికి ఒక్క రూపాయి వచ్చినట్టు కనిపించదు. అప్లికేషన్లు తీసుకుని ప్రజల డబ్బులు జిరాక్స్‌లకే ఖర్చు పెట్టారు అని ఆరోపించారు. ఎన్నికల ముందు శిరీష దేవి భర్తపై టిడిపి నేతలే అవినీతికి సంబంధించిన ఆరోపణలు చేసిన వీడియోలు అందరికీ గుర్తుండే ఉంటాయని గుర్తు చేశారు. ఇప్పుడు అదే వ్యక్తిని టిడిపి తరఫున ప్రొజెక్ట్ చేయడం వాస్తవాలను బహిర్గతం చేస్తోందని వ్యాఖ్యానించారు. విలీన మండలాల అంశంలో, 32 గ్రామాలను 41.5 కాంటూర్లో చేర్చడం, డయాలసిస్ కేంద్రం ఏర్పాటును వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల కృషిగా పేర్కొన్నారు. అసెంబ్లీలో ధనలక్ష్మి చురుగ్గా మాట్లాడిన దృశ్యాలు రికార్డుల్లో ఉన్నాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ధనలక్ష్మి, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తరచూ వచ్చేవారు.

మీ ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఒక్కసారైనా గ్రామాలకు వచ్చారా అని టిడిపి నాయకులను ప్రశ్నించారు. ఇకనైనా విమర్శలు మాని, అభివృద్ధికి కలిసి పనిచేయండి. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి అంటూ హితవు పలికారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యుడు చిచ్చుడి మురళి, ఎంపీపీ సవలం అమల, సర్పంచ్ ముచ్చిక నాగార్జున, మండల కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ జిక్రియ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వై. రామలింగారెడ్డి, నాయకులు కోట్ల కృష్ణ, ఎస్కే ఖాదర్ షరీఫ్, షహేన్నా (పండు), కాకా సీతారామయ్య, కుర్సం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మండిపాటు

అల్లవరం, పెన్ పవర్, జూలై 18: కేబుల్ ఆపరేటర్లను ఇబ్బంది పెట్టి సాక్షి ఛానల్ నిలుపుదల చేయటం ప్రజాస్వామ్యంలో చాలా దురదృష్టకరమైన పరిణామం అని, ఇది పత్రికా స్వేచ్ఛను, మీడియా స్వేచ్ఛను హరించడమేనని, ఇది మన రాజ్యాంగం కల్పించిన హక్కు అని, కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ఎండగడుతున్నందుకే ఇటువంటి దారుణానికి ఒడిగట్టిందని ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ఆరోపించారు. ఈ కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని, నిజాయితీపరులైన సిద్ధార్థ్ కౌశల్ వంటి పోలీస్ ఆఫీసర్లు రాజీనామా చేయటం దీనికి నిదర్శనం అని, రాష్ట్రంలో పూర్తిగా లోకేష్ రచించిన రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని దీనికి పోలీసు వ్యవస్థ సహకరించడం చాలా విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ బీసీ మహిళ ఉప్పాల హారిక కారుపై దాడి చేసి తిరిగి వాళ్లపై కేసు పెట్టడం చాలా దుర్మార్గమని, డ్రైవర్ యాక్సిడెంట్ చేస్తే అందులో ఉన్న ప్రయాణికులపై కేసు పెట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు. వచ్చేది జగనన్న ప్రభుత్వం అని ఈ ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే భవిష్యత్తులో చాలా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు. కక్షపూరిత రాజకీయాలు చేయడం మాని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తెలియజేశారు.

## గ్రంథాలయాలతోనే విజ్ఞానాభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ఆలమూరు, పెన్ పవర్,జూలై 18: గ్రంథాలయాలతోనే సమాజంలో విజ్ఞానాభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. 15 ఆర్థిక సంఘం నిధులు రూ. 6 లక్షలు, గ్రామపంచాయతీ అభివృద్ధి నిధులు రూ. 4లక్షలతో మొత్తం రూ.10 లక్షలతో ఆలమూరు శాఖా గ్రంథాలయంలో నూతనంగా నిర్మించిన పై అంతస్తు భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే బండారు తన చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రంథాలయంలో పాఠకులకు అందుబాటులో ఉన్న పుస్తక భాండాగారాన్ని పరిశీలించారు. పుస్తకాలను పరిశీలిస్తూ కొంతసేపు ఆహ్లాదంగా గడిపారు. ఆలమూరు గ్రామం ఎందరో కవులు, రచయితలకు ఆలవాలమన్నారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాల గురించి గ్రంథాలయాధికారి నమశ్శివాయని ఆరా తీశారు. ఇంకా ఏమేమి కాంపిటీటివ్ పుస్తకాలు కావాలనుకుంటున్నారో పాఠకులను అడిగి తెలుసుకున్నారు. యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

## పిఏసిఎస్ అధ్యక్షులు రామారెడ్డికి ఘనసత్కారం



ఆలమూరు, పెన్ పవర్, జూలై 18: మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన పిఏసిఎస్ అధ్యక్షులు, రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మేడపాటి రామారెడ్డిని శుక్రవారం రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించి అభినందించారు. ముందుగా ఇటీవల ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మేడపాటి రామారెడ్డికి సాలువలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం యూత్ ప్రెసిడెంట్ గొలుగూరి మహేష్ రెడ్డి, సభ్యులు తాడి శ్యాంసుందర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు సత్తి శ్రీనివాస్ రెడ్డి,సత్తి జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,ద్వారంపూడి సతీష్ రెడ్డి,తాడి రామకృష్ణా రెడ్డి (ఆర్ కె),పడాల శివ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ప్రమాదకర పరిశ్రమల్లో మాక్ డ్రిల్లులు తప్పనిసరి

## కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ, జూలై 18 పెన్ పవర్: జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమల భద్రత కోసం ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్లులు నిర్వహించడంతో పాటు, పరిశ్రమలకు దగ్గరగా నివసించే ప్రజలకు అనుని ప్రమాదాలపై విస్తృత అవగాహన కల్పించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా సంక్షోభ నివారణ కమిటీ సమావేశంలో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల భద్రతా ప్రమాణాల అమలు, ప్రమాదకర రసాయనాల తయారీ, నిల్వలు, గత ప్రమాద ఘటనలు, ప్రజలపై ప్రభావం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో పాటు పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ డీవీవీఎస్. నారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు భద్రతా చర్యల ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో జరిగిన పరిశ్రమల ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుని జిల్లాలో కూడా మాక్ డ్రిల్లులు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 15 ప్రమాదకర పరిశ్రమలు గుర్తించబడ్డాయని, వీటి పరిసరాల్లో నివసించే ప్రజలకు ప్రమాద సమయంలో అనుసరించాల్సిన చర్యలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. అలారమ్‌లు, సెన్సార్‌లు, భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేసి, ప్రమాదాలను ముందే గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్రణాళికకు అనుగుణంగా అవసరమైన యంత్రాలు, సిబ్బంది, ఎక్విప్మెంట్ సిద్ధంగా ఉంచాలని, అన్ని ప్రమాద క ర పరిశ్రమలందరికి తగిన సూచనలు పంపాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్. రాజేశ్, కాలుష్య నియంత్రణ మండలి ఇఈ ఎం. శంకర రావు, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి, డీఎంహెచ్ఓ డా.జె. నరసింహ నాయక్ పాల్గొన్నారు. అలాగే ఇండియన్ ఆయిల్, రిలయన్స్, ఓఎన్జీసీ, సాయి సంహిత స్టోరేజ్, కోరమండల్ ఇంటర్నేషనల్, రాక్ సిరా మిక్స్, ఏఎం గ్రీన్ అమ్మోనియా, మహతి స్టోరేజ్ తదితర పరిశ్రమల ప్రతినిధులు, ఇతర అధికారులు సమావేశంలో హాజరయ్యారు.





## మద్యం తీసుకెళ్తున్న వాహనాన్నీ ఢీకొన్న బైక్

ఎటపాక, పెన్ పవర్,జూలై 18: బెల్ట్ షాప్ కు మద్యం తీసుకెళ్తున్న వాహనాన్ని అటుగా వస్తున్న మరో వాహనం ఢీకొనడంతో మద్యం బాటిళ్లు కిందపడి నేల పాలైన ఘటన ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక వైన్ షాప్ నుంచి బెల్ట్ షాపుకు మద్యం తీసుకెళ్తున్న వ్యక్తి తన వాహనంపై మద్యాన్ని తరలిస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొనడంతో మద్యం బాటిళ్లు కిందపడి పగిలిపోయాయని మద్యం తీసుకెళ్తున్న వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు,

## అన్నదాన పథకానికి విరాళం



పెద్దాపురం, పెన్ పవర్, జూలై 18 : పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ అమ్మ వారి అన్నదాన పథకానికి ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు రూ.50 వేలు విరాళం అందించారు. ఈ మేరకు చెక్కును దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కె. విజయలక్ష్మికి అందజేశారు. అమ్మవారి దర్శనానంతరం ఆయనకు వేద పండితులు ఆశీర్వచనం చేసి అమ్మ వారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

## జూలై 19న 'స్వచ్ఛ దివాస్' నిర్వహణకు కలెక్టర్ ఆదేశాలు



కాకినాడ, జూలై 18 పెన్ పవర్: స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర పథకం కింద ఈ నెల 19వ తేదీన 'స్వచ్ఛ దివాస్' కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ఈ నెలలో కూడా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. "అంతం – ప్లాస్టిక్ కాలుష్యం" అనే థీమ్ పై ఈ నెల కార్యక్రమాలు జరగనున్నాయి. అనవసరమైన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించటం, ప్లాస్టిక్ ద్వారా కలుగుతున్న కాలుష్యాన్ని నివారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.కలెక్టర్ సూచించిన ముఖ్యాంశాలు:శుక్రవారం ప్రజలందరికీ తెలిసేలా టాం టాం ద్వారా ప్రకటనలు చేయాలని.శనివారం జరిగే కార్యక్రమాల వివరాలను ముందుగానే తెలియజేసి ప్రజలంతా పాల్గొనేలా చూడాలని.అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని.ఐఈసి (ఐ ఈ సి) కార్యక్రమాలను మండల, గ్రామీణ స్థాయిలో చేపట్టి, అవగాహన కల్పించాలని.సింగల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ సూచనల మేరకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు,సంఘసంస్థలు సమన్వయంతో స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

## కోడిపందాల శిబిరంపై దాడి

### ముగ్గురు అరెస్టు, రెండు కోళ్ళు స్వాధీనం

ఆలమూరు, పెన్ పవర్, జూలై 18: మండలంలోని గుమ్మిలేరు శివారు బహిరంగ ప్రాంతంలో కోడి పందాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై జి.నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం ముందస్తు సమాచారం మేరకు మండల పరిధి గ్రామాల శివారు బహిరంగ ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు వివరాలు అందాయన్నారు. దీంతో పోలీసుల గస్తీ తో పాటు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో శుక్రవారం గుమ్మిలేరు శివారు ప్రాంతాల్లో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దీంతో ఆకస్మిక దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేసి, రూ. 3,090 నగదు తో పాటు రెండు కోళు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ అన్నారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ సమావేశం

కాకినాడ, జూలై 18 పెన్ పవర్: జిల్లాలోని ఉద్యోగుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశ్యంతో శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ పరిధిలోని వివేకానంద హాలులో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు,హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ. త్రినాథ్ తదితర అధికారులు పాల్గొని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల నుంచి వినతు లు స్వీకరించారు.ఈ సందర్భంగా డీఆర్వో జె. వెంకట రావు మాట్లాడుతూ, "జిల్లాలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించాం. ఈ సమావేశంలో మొత్తం 26 దరఖాస్తులు అందాయి. వాటిని సకాలంలో పరిశీలించి తగిన పరిష్కారం అందించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చాం," అని తెలిపారు.ఇంకా ఆయన మాట్లా డుతూ, ఉద్యోగుల సమస్యలపై ప్రతి నెల మూడవ శుక్రవారం ఇదే విధంగా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా శాఖ కృతజ్ఞతలు



కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు వారి చొరవతో మృతి చెందిన కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి కుటుంబానికి ఆపద సమయంలో ఆర్థిక సహాయంగా రూ.1,05,000/- (ఒక లక్ష అయిదు వేల రూపాయలు)ను అందించినందుకు గాను, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా శాఖ కృతజ్ఞతలు తెలుపుతోంది. ఈ కార్యక్రమం లో ముఖ్యంగా సహకారం అందించిన జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ జె. వెంకటరావు, డిప్యూటీ కలెక్టర్ శ్రీ రామబాబు, జిల్లా కోఆర్డినేటర్ శ్రీ రవి కుమార్, పి ఎ డి నరేష్, జీఎస్టీవో స్టాఫ్ మరియు ఇతర సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఉద్యోగ సంఘం పక్షాన సమాజపట్ల బాధ్యతను చాటుతుంది.

## గుండెపోటుతో విలేకరి ఇల్లెందుల రాజు హఠాన్మరణం

### ఉంగుటూరు మండలంలో విషాదం

### ప్రెస్ క్లబ్ సంతాపం



ఉంగుటూరు, పెన్ పవర్ జులై 18: ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ విలేకరి ఇల్లెందుల రాజు (53) శుక్రవారం హఠాన్మరణానికి గురయ్యారు.ఇంటి సమీపంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా కుప్పకూలి ప్రాణాలు విడిచారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయానికి పరుగులు తీశారు కానీ అప్పటికే ఆయన గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరిం చారు. ఇల్లెందుల రాజు, "హరిక ప్రభంజనం" అనే స్థానిక పత్రికను నిర్వహిస్తూ, విలేకరిగా కార్యకలాపాలు సాగిస్తున్నారు.అయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు..హరిక, స్వీటి ఉన్నారు.

**ప్రెస్ క్లబ్ సంతాపం**

ఉంగుటూరు ప్రెస్ క్లబ్ రాజు మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు నివాళులర్పించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముప్పన భుజంగరావు, కార్యదర్శి పి.వి. సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు పి.వి. పెద్దిరాజు, గుత్తికొండ శ్రీను, సిహెచ్. భూషణం ప్రముఖ విలేకరి రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**పెన్ పవర్ నివాళి**

ప్రజాస్వామ్యానికి గొంతు అయిన పాత్రికేయులు, బలమైన నిజాయితీతో పని చేసినవారు ఇలా అకాల మరణం చెందడం దిగ్భ్రాంతికరం. పెన్ పవర్ దినపత్రిక తరఫున ఇల్లెందుల రాజుకు నివాళులు అర్పిస్తున్నాం. ఆయన కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం.

## అట్టహాసంగా తోట గాంధీ ప్రమాణ స్వీకారం





ప్రమాణస్వీకార మహోత్సవంలో జ్యోతుల నెహ్రూ, తుమ్మల బాబు, తుమ్మలపల్లి రమేష్

కిర్లంపూడి,పెన్ పవర్, జూలై 18: నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయడమే కాకుండా, సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని జగ్గంపేట ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్, తదితరులు అన్నారు. శుక్రవారం సాయంత్రం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో నూతనంగా నియమి తులైన వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ ప్రమాణ స్వీకారం మహోత్సవం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాచైర్మన్ గా తోట గాంధీ, సభ్యులుగా నామసాని త్రాసు, మడుగుల సూర్యనారాయణ, పదవీ బాధ్యతలు స్వీకరిం చారు.ఈ కార్యక్రమానికి జ్యోతుల నెహ్రూతో పాటు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జన సేన పార్టీ ఇంచార్జ తుమ్మలపల్లి రమేష్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్,ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట గాంధీ మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ గా అవకాశం కల్పించిన జ్యోతుల నెహ్రూ, తుమ్మల బాబు,తుమ్మలపల్లి రమేష్, జ్యోతుల నవీన్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఎంపీపీ తోట రవి, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన పాలకవర్గ సభ్యులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఏఎంసీ చైర్మన్ అడపా భరత్, క్లస్టర్ ఇన్చార్జ్ వీరంరెడ్డి కాశీబాబు, మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, భూపాలపట్నం ప్రసాద్,బొదిరెడ్ల సుబ్బారావు, నీలం శ్రీను, కంటా శ్రీను, పట్టు చంటిబాబు,గొడే బాల, కంచుమర్తి రాఘవ, గుడాల రాంబాబు,పాఠంశెట్టి మురళీకృష్ణ, పాఠంశెట్టి రవి,ఉలిసి ఐరాజు, గోకేడ రాజా, అరినే రాజేష్, గరగా గోవిందు,అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# డైనోసార్ అస్థిపంజరం రూ.223 కోట్లు..
# 24 కేజీల రాయి రూ.37 కోట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** అవును.. భూమి మీద లభించిన అత్యంత విలువైన రాయిగా దీన్ని అభివర్ణిస్తున్నారు. ఎందుకంటే కేవలం 24.5 కేజీల రాయి విలువ.. తాజాగా నిర్వహించిన వేలంలో రూ.37 కోట్ల ధర పలికింది. పన్నులతో కలిపితే దీని విలువ రూ.45.61 కోట్లుగా తేల్చారు. ఎందుకింత ధర? ఈ రాయి అంత అరుదైనదా? దీని ప్రత్యేకత ఏమిటి? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికితే.. ఈ రాయి మిగిలిన వాటికి ఎంత భిన్నమన్న విషయం అర్థమవుతుంది.అంగారక గ్రహం నుంచి పడిన రాయి కావటమే దీని విలువ అంతగా పెరగటానికి కారణమని చెప్పాలి. ఇప్పటివరకు 400 అంగారక శిలలే భూమి మీద దొరికాయి. పలు సందర్భాల్లో ఇలా పడే రాళ్లు సముద్రంలో పడతాయి. అందుకు భిన్నంగా ఈ రాయి సహారా ఎడారిలో పడటంతో దీన్ని గుర్తించగలిగారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమంటే.. ఇప్పటివరకు అంగారక గ్రహం నుంచి దూసుకొచ్చి పడిన ఈ రాయి మిగిలిన వాటి కంటే పెద్దది కావటం కూడా భారీ ధర పలికేందుకు కారణమైంది.38.1 సెంటీమీటరల పొడవు.. 24.5 కేజీల బరువున్న ఈ అరుదైన శిలకు ఎన్ డబ్ల్యూఏ 16788గా పేరు పెట్టారు. 2023 నవంబరులో ఆఫ్రికా ఖండంలోని నైగర్ దేశంలో దీన్ని పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. తోకచుక్క / గ్రహశకలం భూవాతావరణం గుండా ప్రయాణించేటప్పుడు భూమి గురుత్వాకర్షణకు లోనవుతాయి. ఈ సందర్భంగా తోకచుక్క కొనలోని చిన్నపాటి శిలలు/ గ్రహశకలంలోని చిన్న రాతి ముక్కే ఈ అరుదైన శిలగా చెప్పాలి. ఇంత డబ్బులు పోసి వేలంలో సొంతం చేసుకున్న వారెవరన్న విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఈ తరహాలో అత్యంత అరుదైన చారిత్రక వస్తువుల్ని వేలం వేశారు. ఇదే వేలంలో భారీ ధరకు మరో వస్తువును అమ్మారు. అది సెరటాసారస్ డైనోసార్ అస్థిపంజరం. కోట్ల ఏళ్ల నాటి ఈ డైనోసారస్ అస్థిపంజరానికి రూ.223 కోట్లు పలకటం గమనార్హం. ఈ అరుదైన వస్తువులకు వేలాన్ని అమెరికాలో నిర్వహించారు.

# కవితకూ షర్మిలకూ ఫండ్స్ షార్టేజ్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయం అంటే డబ్బుతోనే ఉంటుంది అడుగు తీసి అడుగు పెట్టాలీ అంటే డబ్బులు ఉండాలి. అపుడే కథ నడుస్తుంది. రాజకీయం ఏ మాత్రం అయినా పండుతుంది. మీడియాలో కనిపించాలన్నా జనం నోళ్ళలో నానాలన్నా తమ వెంట ఉండే ఆ నలుగురునీ తిప్పుకోవాలన్నా అంతా డబ్బుతో ముడిపడే ఉంటుంది. మరి అన్న చాటు చెల్లెళు ళ్ళగా ఉంటూ రాజకీయం అనే వట వృక్షంలో ఏ కొమ్మకో రెమ్మకో అల్లుకుని చల్లగా సాగిపోయే ఇద్దరు చెల్లెమ్మలకు ఇపుడు ఎండలో పడినట్లుగా పరిస్థితి మారింది.

ఇపుడు వారు తమను తాము రుజువు చేసుకోవాలని పట్టుదలతో ఉన్నారు. సరే ఇది బాగానే ఉంది, ఆ మాత్రం పట్టుదల ఉండాలి, ఎదగాలని కోరిక కూడా ఉండాలి. కానీ రాజకీయాల్లో కొనసాగాలన్నా ఏమి చేయాలన్నా కూడా డబ్బు అతి ముఖ్యం కదా. అందుకే నిధుల కొరత ఆ ఇద్దరు చెల్లెమ్మలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది అని అంటున్నారు.ఆ ఇద్దరూ ఘనమైన రాజకీయ వారసత్వం అందిపుచ్చుకున్న వారే. తండ్రులు దిగ్గజ నేతలు అన్నలు కూడా రాజకీయ వీరులే. కానీ ఆ ఇంట పూచిన చెల్లెమ్మలకు మాత్రం రాజకీయ వారసత్వం మీద మోజు ఉన్నా అది అంత సులువుగా దఖలు పడడం లేదు. అంది పుచ్చుకోవాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా కలసిరావడం లేదు. చిటారు కొమ్మన ఉన్న మిఠాయి పొట్లాం చేతికి అందేదెపుడు అన్నదే చెల్లెళ్ళ ఆలోచన.ఇక వైఎస్సార్ తనయగా జగన్న విడిచిన బాణంగా జనాలకు పరిచయం అయిన షర్మిల తీరు చూసినా కేసీఆర్ ముద్దుల కుమార్తెగా కేటీయార్ కి చెల్లెమ్మగా అయిన కవిత వైఖరి చూసినా రాజకీయం అనేది వారికి ఏ విధంగానూ సులభంగా కనిపించడంలేదు అని అంటున్నారు. రాజకీయం చేయాలంటే చాలా ఉండాలి మరి అంటున్నారు. ముఖ్యంగా ఫండ్స్ అవసరం అని చెబుతున్నారు.ముందుగా షర్మిల ముచ్చటనే తీసుకుంటే జగనన్న చేతిలో దెబ్బ తిన్న చెల్లెమ్మగా ఉన్న షర్మిలకు జగన్ తో కయ్యం వల్ల పెద్ద ఎత్తున వచ్చే ఆస్తిని పోగొట్టుకుంది అని అంటున్నారు. తన ఆస్తి తనకు కావాలని అన్నతోనే ఆమె యుద్ధం చేస్తున్న నేపథ్యం ఉంది. దాంతో షర్మిలకు ఇపుడు నిధుల కొరత చాలా ఎక్కువగానే ఉంది అని అంటున్నారు అన్నకు ఎదురు నిలిచిన ఫలితంగా ఆమెకు ఆస్తుల విషయంలోనూ న్యాయం దక్కలేదని అంటున్నారు.ఇక కవిత విషయం తీసుకుంటే ఆమెకు తండ్రి కేసీఆర్ ఉన్నారు కాబట్టి కొంతలో కొంత అడ్వాంటేజిగా ఉందని అంటున్నారు. అయితే ఆమె చేస్తున్న రాజకీయ చేష్టలు పోతున్న పోకడలతో కేసీఆర్ విసిగిపోయారని అంటున్నారు. దాంతో బీఆర్ఎస్ లో ఏ ఒక్కరి సపోర్టు కూడా కవితకు ఈ రోజున దక్కని వైనం కళ్ళ ముందే కనిపిస్తోంది అని అంటున్నారు.

ఇంత చేసినా కేసీఆర్ కి కూతురు మీద అమితమైన ప్రేమ ఉందని అంటున్నారు. అందువల్ల ఆస్తుల విషయంలో కానీ మరో విషయంలో కానీ కేసీఆర్ అయితే అన్యాయం కవితకు చేయరనే అంటున్నారు. అయితే తన తండ్రి ప్రేమను అడ్డం పెట్టుకుని కవిత మరింతగా దూకుడు చేస్తే మాత్రం అది బీఆర్ఎస్ కి మరింతగా తలనొప్పిగా మారుతుంది అని అంటున్నారు.ఇక అన్న కేటీఆర్ విషయం తీసుకున్నా ఆయన కూడా కవితకు పెద్దగా అన్యాయం చేసే పరిస్థితి లేకపోవచ్చు అని అంటున్నారు. దానికి కారణం కేసీఅర్ ఇంకా తన కుమార్తె వైపు ఉన్నారు, మద్దతుగా కూడా ఉన్నారని అంటున్నారు. అయితే కవిత ప్రతీసారీ ఏదో ఒక విమర్శ చేస్తూ బీఆర్ ఎస్ ని ఇబ్బంది పెడుతున్నారు అని అంటున్నారు. అది డైరెక్ట్ గా కానీ ఇండైరెక్ట్ గా కానీ బీఆర్ఎస్ కే తగులుతోంది అని అంటున్నారు. ఈ విధంగా కవిత ఎంత దూకుడు చేస్తే అంతగా ఆమెకూ బీఆర్ఎస్ కి నష్టమే అని అంటున్నారు.అలా కనుక ముందు ముందు పరిణామాలు మరింతగా మారితే మాత్రం అపుడు కవితకు బీఆర్ఎస్ పూర్తిగా దూరం అవుతుంది, కేసీఆర్ సపోర్టు కూడా దక్కకుండా పోతుంది అని అంటున్నారు. అపుడు కవితకు కూడా నిధుల సమస్య ఎదురు కావచ్చు అని అంటున్నారు ఏది ఏమైనా రాజకీయాల్లో అత్యున్నత శిఖరాలు అందుకోవాలని ఇద్దరు చెల్లెమ్మలూ ఆశిస్తూ ముందుకు రావడం వారి వరకూ సబబే అయినా ఎంచుకున్న దారుల వల్ల చేస్తున్న దూకుడు వైఖరి వల్ల అనుకున్నది సాధించడం మీదనే అందరికీ సందేహాలు వస్తున్నాయి. చూడాలి మరి తెలుగు నాట ఇద్దరు చెల్లెమ్మలూ రాజకీయంగా చెల్లని కాసులు అవుతారో లేక అన్ని విధాలుగా చలాయించే స్థాయికి చేరుకుంటారో.

# భర్తతో భార్య శృంగారానికి నిరాకరిస్తే... హైకోర్టు సంచలన వ్యాఖ్యలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల కాలంలో భార్యభర్తల మధ్య విడాకులకు సంబంధించి న్యాయస్థానాలు సంచలన వ్యాఖ్యలు చేస్తూ, కీలక తీర్పులు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో విడాకుల అంశానికి సంబంధించి తాజాగా బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా... భర్తతో శృంగారానికి నిరాకరించడం క్రూరత్వంతో సమానమని స్పష్టం చేసింది!అవును... భర్తతో శృంగారానికి నిరాకరించడం, అతడికి వివాహేతర సంబంధాలున్నాయని అనుమానించడం క్రూరత్వంతో సమానమని తాజాగా బాంబే ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. విడాకులు పొందేందుకు వీటిని కారణాలుగా పేర్కొనవచ్చని తెలిపింది. కుటుంబ న్యాయస్థానం మంజూరు చేసిన విడాకులను సవాలు చేస్తూ ఓ మహిళ వేసిన పిటిషన్ ను తోసిపుచ్చింది.

వివరాల్లోకి వెళ్తే... 2013లో వివాహం చేసుకున్న ఓ జంట.. ఆ ఏడాది తర్వాతి నుంచి విడివిడిగా ఉంటోంది. ఈ సమయంలో... శృంగారానికి నిరాకరించడంతోపాటు వివాహేతర సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తూ తనను వేధిస్తోందని భర్త ఆరోపించాడు. ఇదే సమయంలో.. కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగుల ముందు ఇబ్బంది పెడుతూ వేదనకు గురి చేస్తోందని అన్నాడు.

ఈ నేపథ్యంలో తనకు విడాకులు మంజూరు చేయాలని కోరుతూ 2015లో పుణెలోని ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. దీనిపై విచారణ జరిపిన పూణె ఫ్యామిలీ కోర్టు.. విడాకులకు అనుమతించింది. దీంతో... ఈ తీర్పును సవాలు చేస్తూ ఆ మహిళ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. ఈ సందర్భంగా... తనకు నెలకు రూ.లక్ష భరణం చెల్లించాలని విజ్ఞప్తి చేసింది.

ఇదే సమయంలో... అత్తమామలు మాత్రమే తనను వేధించారని.. భర్తపై తనకు ప్రేమ ఉందని, విడిపోవాలని తాను కోరుకోవడం లేదని పిటిషన్ లో పేర్కొంది. ఈ పిటిషన్ ను బాంబే ఉన్నత న్యాయస్థానంలో జస్టిస్ రేవతి మోహితే, జస్టిస్ నీలా గోఖలేల ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది.

ఇందులో భాగంగా... అతడి స్నేహితులు, తోటి ఉద్యోగులు ముందు ఆమె ప్రవర్తించిన తీరు దారుణంగా ఉందని భావించాల్సి వస్తుందని తెలిపింది. ఇదే సమయంలో.. దివ్యాంగురాలైన భర్త సోదరి, ఆయన కుటుంబీకుల పట్ల ఆమె ప్రవర్తన కూడా అతడి బాధకు కారణాలుగా అభిప్రాయపడింది. ఆ మహిళ పిటిషన్ ను తోసిపుచ్చింది.

# 'స్టార్ లింక్' ఛార్జీల మోత.. ఇండియాలో వాడుతారా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియాలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు రూపురేఖలు మారబోతున్నాయి. ఎలాన్ మస్క్‌కి చెందిన స్పేస్ఎక్స్ సంస్థ అందిస్తున్న 'స్టార్ లింక్' సేవలు త్వరలో భారత్‌లో లభించనున్నాయి. ఇటీవలే భారత ప్రభుత్వానికి చెందిన ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ నుంచి ఈ ప్రాజెక్టుకు అనుమతి లభించింది. ఈ ఏడాది చివర్లో లేదా 2026 ప్రారంభంలో ఈ సేవలు వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలు భారతదేశంలో ఇంటర్నెట్ లభ్యతను గణనీయంగా పెంచుతాయి అనడంలో సందేహం లేదు.

**స్టార్‌లింక్ అంటే ఏంటి?**

స్టార్‌లింక్ అనేది స్పేస్ఎక్స్ అభివృద్ధి చేసిన శాటిలైట్ ఇంటర్నెట్ టెక్నాలజీ. పైన ఆకాశంలో తేలియాడుతున్న వందల శాటిలైట్ల ద్వారా భూమిపైని వినియోగదారులకు ఇంటర్నెట్ అందించడమే దీని లక్ష్యం. ఇది ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, , కనెక్టివిటీ లేని చోట్లకు అద్భుతమైన పరిష్కారం అవుతుంది. ప్రస్తుతం భూమిపై ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు చేరుకోలేని ప్రదేశాలకు ఇది ఒక విప్లవాత్మక మార్పును తీసుకురాగలదు.

**ఎంత ఖర్చు అవుతుంది?**

స్టార్‌లింక్ సేవలు భారత మార్కెట్లోకి వస్తున్నప్పటికీ, అందరికీ అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్నకు సమాధానం కొంత క్లిష్టమే. ప్రారంభ ధరలు చాలా మందిని ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. స్టార్‌లింక్ కిట్ ధర: ?33,000 దీంతో శాటిలైట్ డిష్, రౌటర్, పవర్ సప్లై వస్తాయి. నెలసరి ప్లాన్: ?3,000 నుంచి ?4,200 వరకు ఉంటుంది. ఇన్‌స్టాలేషన్ ఖర్చు అదనంగా ఉండే అవకాశం ఉంది.

ఈ ధరలు చూసి చాలామంది నిరుత్సాహపడే అవకాశం ఉంది. ప్రస్తుతం దేశీయ టెలికాం సంస్థలు అందిస్తున్న ఫైబర్ ఇంటర్నెట్ ప్లాన్లతో పోల్చితే, ఇది చాలా ఖరీదైనదే. ఉదాహరణకు, భారతీయ నగరాల్లో నెలకు ?500 - ?1000 లోపే అధిక వేగంతో కూడిన ఫైబర్ ఇంటర్నెట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. స్టార్‌లింక్ ధరలు వాటికంటే ఐదు నుంచి ఆరు రెట్లు ఎక్కువ.




**ఎవరికీ ఉపయోగపడుతుంది?**

ధరలు అధికంగా ఉన్నప్పటికీ, స్టార్‌లింక్ సేవలు ప్రధానంగా దూర ప్రాంతాల్లో, మారుమూల ప్రదేశాల్లో, కనెక్టివిటీ లేని ప్రాంతాల్లో అమూల్యంగా మారతాయి. ఇది ప్రధానంగా అటవీ, పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ఎక్కడైతే సాధారణ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు లేవో అక్కడ ఉపయోగపడుతుంది. ఆర్మీ క్యాంపులు, రిమోట్ రీసెర్చ్ సెంటర్లు, మైనింగ్ ప్రదేశాలు వంటి వ్యూహాత్మక ప్రదేశాలకు చేరువ అవుతుంది. అంబులెన్స్‌లు, మిలిటరీ వాహనాలు, విపత్తు నిర్వహణ బృందాలు వంటి అత్యవసర సేవలకు అందించగలదు. కేంద్రీకృతంగా ఉండని గ్రామీణ స్కూల్స్, హెల్త్ కేర్ సెంటర్లు, ఇక్కడ విద్య , వైద్య సేవలను డిజిటల్‌గా అందించడానికి...

సముద్రంలో ప్రయాణించే నౌకలు, లేదా ఎక్కడైతే స్థిరమైన ఇంటర్నెట్ అవసరమో అక్కడ స్టార్ లింక్ ఉపయోగపడుతుంది..

ఈ వర్గాలకు, అధిక ధర ఒక సమస్య కాకపోవచ్చు, ఎందుకంటే వారికి ఇంటర్నెట్ లభ్యత అనేది ఒక ప్రాథమిక అవసరం, ఇది వారి కార్యకలాపాలకు కీలకమైనది.

**స్పీడ్ - లాటెన్సీ ఎలా ఉంటాయి?**

స్టార్‌లింక్ సాధారణంగా 50 Mbps నుంచి 250 Mbps వరకు స్పీడ్‌ను అందించగలదు. లాటెన్సీ పింగ్ సుమారు 20ms నుంచి 50ms మధ్య ఉంటుంది. ఇది వీడియో కాల్స్, ఆన్‌లైన్ గేమింగ్, అధిక డేటా అవసరమయ్యే అప్లికేషన్‌లకు సరిపోతుంది. మారుమూల ప్రాంతాల్లో ఈ స్పీడ్ చాలా అద్భుతంగా ఉంటుంది, ఎందుకంటే వారికి ప్రత్యామ్నాయంగా తక్కువ వేగంతో కూడిన, నమ్మశక్యం కాని ఇంటర్నెట్ మాత్రమే అందుబాటులో ఉండవచ్చు.

స్టార్‌లింక్ సేవలు భారతదేశంలో ఒక కొత్త ఇంటర్నెట్ యుగానికి నాంది పలకబోతున్నాయి. ధరలు అధికంగా ఉన్నప్పటికీ, కనెక్టివిటీ లేని ప్రాంతాలకు ఇది ఒక గొప్ప పరిష్కారం. పట్టణ ప్రాంతాల్లోని సామాన్య వినియోగదారులకు ఇది తక్షణ ఆకర్షణ కాకపోవచ్చు. అయితే, దీర్ఘకాలంలో, డిమాండ్ పెరిగి, ఉత్పత్తి వ్యయాలు తగ్గినట్లయితే, స్టార్‌లింక్ తన ధరలను తగ్గించే అవకాశం ఉంది. అప్పుడు, ఇది మరింత విస్తృతంగా ఉపయోగపడుతుంది.

# F-35 జెట్ తో తిరువనంతపురం
# విమానాశ్రయానికి ఊహించని ఆదాయం.. క్రేజ్

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇటీవల ఒక అరుదైన , ఆసక్తికరమైన సంఘటనకు వేదికైంది. బ్రిటన్‌కు చెందిన అత్యాధునిక %ఫ్-35దీ% ఫైటర్ జెట్, సాంకేతిక లోపం కారణంగా జూన్ 14న ఇక్కడ అత్యవసర ల్యాండింగ్ చేసింది. గత నెల రోజులుగా ఈ యుద్ధవిమానం తిరువనంతపురం విమానాశ్రయంలోనే నిలిపివేయబడి ఉంది. దీని ద్వారా విమానాశ్రయానికి గణనీయమైన పార్కింగ్ రుసుములు వస్తున్నాయి. ఇది కేవలం ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో భారత విమానాశ్రయాల సామర్థ్యాన్ని చాటిచెప్పే అవకాశంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

**F-35B: ఒక సాంకేతిక అద్భుతం**

దాదాపు $110 మిలియన్ల (రూ. 920 కోట్లు) ఖరీదు చేసే F-35B ప్రపంచంలోనే అత్యంత ఆధునిక యుద్ధ విమానాలలో ఒకటి. దీని ప్రత్యేకత షార్ట్ టేకాఫ్, వెర్టికల్ ల్యాండింగ్ సాంకేతికత కలిగి ఉంది.. ఇది తక్కువ ప్రదేశంలోనే టేకాఫ్ , ల్యాండింగ్ చేయగలదు, దీనిని చిన్న డెక్‌లు, అటవీ ప్రాంతాలు.. నౌకల వంటి ప్రదేశాలలో ఉపయోగించడానికి వీలు కల్పిస్తుంది. అలాంటి అత్యాధునిక జెట్ తిరువనంతపురం విమానాశ్రయంలో నిలిచిపోవడం ఆశ్చర్యం కలిగించింది.

**పార్కింగ్ రుసుముల లెక్క**

నివేదికల ప్రకారం, ఇండియన్ డిఫెన్స్ రీసెర్చ్ వింగ్ (IDWR) ఆధారంగా ఈ జెట్‌కు ప్రతిరోజూ రూ. 26,261 చొప్పున పార్కింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంది. జూన్ 14 నుండి జూలై 17 వరకు 33 రోజులకు, మొత్తం రుసుము దాదాపు రూ. 8.6 లక్షలకు చేరినట్లు అంచనా. ఈ ఊహించని ఆదాయం తిరువనంతపురం విమానాశ్రయానికి ఆర్థికంగా కొంత ఊరటనిచ్చింది.

**మరమ్మత్తుల సవాళ్లు**

సాధారణంగా సాంకేతిక సమస్యలున్న విమానాలు త్వరగా మరమ్మతు చేయబడి తిరిగి వెళ్తాయి. అయితే ఈ %ఫ్-35దీ% విషయంలో హైడ్రాలిక్ లోపం బయటపడటంతో సమస్య మరింత జటిలమైంది. జూలై 6న బ్రిటన్ రాయల్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన 24 మంది బృందం, ఇందులో 14 మంది సాంకేతిక నిపుణులు, 10 మంది సిబ్బంది వచ్చి తిరువనంతపురం చేరుకుని విమాన పరిస్థితిని పరిశీలించింది. ఈ జెట్‌ను అక్కడే మరమ్మతు చేయాలో లేక విడదీసి బ్రిటన్‌కు పంపించాలో నిర్ణయించడానికి వారు ప్రయత్నిస్తున్నారు. రాయల్ నేవీకి చెందిన చిన్న బృందం లోపాన్ని సరిచేయడానికి ప్రయత్నించినప్పటికీ విఫలమయ్యారు.



**భవిష్యత్ ప్రణాళికలు**

అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఈ వారం చివరికి జెట్ తిరిగి బ్రిటన్‌కు వెళ్లే అవకాశం ఉంది. అవసరమైతే దీన్ని విడదీసి C-17 గ్లోబ్‌మాస్టర్ వంటి పెద్ద విమానం ద్వారా తరలించే అవకాశం కూడా ఉంది. ఈ మొత్తం ప్రక్రియలో భారత వైమానిక దళం బ్రిటీష్ బృందానికి అవసరమైన సహాయాన్ని అందించింది. ఇది రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని కూడా సూచిస్తుంది.

**అంతర్జాతీయంగా భారత విమానాశ్రయాల ప్రతిష్ట**

ఈ సంఘటన తిరువనంతపురం విమానాశ్రయానికి కేవలం ఆదాయాన్ని మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో దాని సామర్థ్యాన్ని కూడా చాటిచెప్పింది. అత్యాధునిక యుద్ధ విమానానికి అత్యవసర ల్యాండింగ్ సౌకర్యాన్ని కల్పించడం, దాని భద్రతకు భరోసా ఇవ్వడం , అవసరమైన సేవలను అందించడం ద్వారా భారత విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలను కలిగి ఉన్నాయని రుజువైంది. ఇది భవిష్యత్తులో ఇలాంటి అంతర్జాతీయ సహకారాలకు మార్గం సుగమం చేయగలదు.

మొత్తం మీద యూకే F-35 జెట్ తిరువనంతపురం విమానాశ్రయంలో నిలిచిపోవడం ఒక అసాధారణ సంఘటన. ఇది విమానాశ్రయానికి కొంత ఆర్థిక లబ్ధిని చేకూర్చడమే కాకుండా, భారతదేశం యొక్క విమానయాన మౌలిక సదుపాయాలు.. దాని అంతర్జాతీయ భాగస్వామ్యాల సామర్థ్యాన్ని ప్రపంచానికి ప్రదర్శించింది.

బంగారు గుడ్లు పెట్టే బాతుగా ఐపీఎల్.. 2023-24లో

# బీసీసీఐకి రూ. 9,741 కోట్ల ఆదాయం!

- బీసీసీఐ ఆదాయంలో ఐపీఎల్‌దే అధిక వాటా
- బోర్డులో వందశాతం భాగమైన ఐపీఎల్
- నిరంతరం పెరుగుతున్న మీడియా హక్కుల విలువ
- దేశవాళీ ట్రోఫీలను కూడా వాణిజ్యీకరిస్తే మరింత ఆదాయం

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 9,741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఒక్కటే రూ. 5,761 కోట్లతో సుమారు 59 శాతం వాటా కలిగి ఉండటం గమనార్హం. ఈ ఆదాయం ఐపీఎల్‌ను బీసీసీఐకి ప్రధాన ఆర్థిక వనరుగా నిలిపింది.ఐపీఎల్ ఒక వార్షిక ఫ్రాంచైజీ ఆధారిత టీ20 టోర్నమెంట్. 2007లో ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో పది జట్లు పోటీపడతాయి. 'ది హిందూ బిజినెస్ లైన్'లోని రెడిఫ్యూషన్ రిపోర్ట్ ప్రకారం బీసీసీఐ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 9,741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించగా, ఇందులో ఐపీఎల్ రూ. 5,761 కోట్లను సమకూర్చింది."2007లో బీసీసీఐ ఒక బంగారు గుడ్లు పెట్టే బాతును కనుగొంది.. అదే ఐపీఎల్. ఇది ఇప్పుడు బీసీసీఐలో 100 శాతం భాగం. ఈ టోర్నమెంట్ అత్యుత్తమమైనది. మీడియా హక్కులు నిరంతరం పెరుగుతున్నాయి. ఐపీఎల్ రంజీ ట్రోఫీ స్థాయి ఆటగాళ్లకు కూడా ఆడే అవకాశాన్ని అందిస్తోంది. ఐపీఎల్ తన వృద్ధితో పాటు లాభాలను కూడా ఆర్జిస్తోంది"అని వ్యాపార వ్యూహకర్త, స్వతంత్ర డైరెక్టర్ లాయిడ్ మథియాస్ ఈ ప్రచురణలో పేర్కొన్నారు.

కాగా, ఐపీఎల్ కాని మీడియా హక్కుల విక్రయం నుంచి, అంతర్జాతీయ టోర్నమెంట్ల బ్రాడ్‌కాస్టింగ్ హక్కులు సహా బీసీసీఐకి రూ. 361 కోట్లు వచ్చాయి. రెడిఫ్యూషన్ చీఫ్ సందీప్ గోయల్ ప్రకారం బీసీసీఐ ఇంకా తన పూర్తి ఆదాయ సామర్థ్యాన్ని సాధించలేదు. ఎందుకంటే రంజీ ట్రోఫీ భారత్‌లోని అత్యుత్తమ దేశీయ రెడ్ బాల్ టోర్నమెంట్. దీంతోపాటు దేశీయ పోటీలను వాణిజ్యీకరించడానికి అపారమైన సామర్థ్యం ఉంది. "బీసీసీఐకి రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, లేదా సీకే నాయుడు ట్రోఫీ వంటి సంప్రదాయ ఫార్మాట్‌లను వాణిజ్యీకరించి, ఐపీఎల్ యేతర ఆదాయాలను పెంచే అపారమైన సామర్థ్యం ఉంది" అని గోయల్ వివరించారు.

# నా జెర్సీ మీద పడ్డావేంటి గురు.. మరోసారి కోహ్లీ 18 నెంబర్ ధరించిన వైభవ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ జెర్సీపై తెగ ఆసక్తి చూపిస్తున్నాడు. ఫార్మాట్ ఏదైనా కోహ్లీ జెర్సీ వేసుకొని సందడి చేస్తున్నాడు. ఇంగ్లాండ్ తో జరిగిన అండర్- 19 మ్యాచ్ లో తొలిసారి కోహ్లీ 18 నెంబర్ జెర్సీ వేసుకున్న వైభవ్.. తాజాగా ఇంగ్లండ్ తో అండర్%-%19 తొలి యూత్ టెస్టులోనూ 18 నెంబర్ జెర్సీ ధరించడం విశేషం. ఈ రెండు మ్యాచ్ ల్లో వైభవ్.. కోహ్లీ జెర్సీ వేసుకోవడం ఆసక్తికరంగా మారింది. కోహ్లీ మీద ఇష్టంతోనే ఈ బీహార్ 14 ఏళ్ళ కుర్రాడు ఇలా ప్రతిసారి 18 జెర్సీలో కనిపిస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. వైభవ్ సూర్యవంశీ '18' నెంబర్ వేసుకోవడంపై భిన్న అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. కోహ్లీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాడని కొందరు కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం తమ ఫేవరేట్ క్రికెటర్ జెర్సీ ఎవరూ వేసుకోవడానికి వీలు లేదని నిరాశ వ్యక్తం చేస్తున్నారు. విరాట్ కోహ్లీ ఇటీవలే టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, అతని జెర్సీని ఎవరు వేసుకోవడానికి వీలు లేదని బీసీసీఐని నెటిజన్స్ డిమాండ్ చేశారు. కొంతమంది ఎమోషనల్ కాగా.. మరికొందరు ఆగ్రహానికి గురయ్యారు. అభిమానులకు జెర్సీ నంబర్ 18 ఒక ఎమోషన్. అది వేరే వారు ధరిస్తే జీర్ణించుకోలేరు. ఇంగ్లాండ్ తో అండర్- 19 మ్యాచ్ లో భాగంగా తొలి వన్డేలో కోహ్లీ జెర్సీ ధరించి సూర్యవంశీ దుమ్ములేపాడు. ఆడింది 18 బంతులే అయినా 48 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ఈ 14 ఏళ్ళ కుర్రాడి ఇన్నింగ్స్ లో 3 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. ఇటీవలే ముగిసిన టెస్ట్ మ్యాచ్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ లో వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. మరోవైపు సూర్యవంశీ ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కు సిద్ధమవుతున్నాడు. మరి వైభవ్ సూర్యవంశీ 18 నెంబర్ జెర్సీని ఇప్పటివరకు కొనసాగిస్తాడో చూడాలి.

# టీ20 ఫార్మాట్‌లో ఒక్కడే 13 వేల పరుగులు.. అరుదైన లిస్ట్‌లో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ టీ20 ఫార్మాట్ లో తన విధ్వంసాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం ఈ ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ వైటాలిటీ టీ20 బ్లాస్ట్ లీగ్ లో లాంక్షైర్ తరపున ఆడుతున్నాడు. ఈ లీగ్ లో అద్భుత ఫామ్ లో ఉన్న బట్లర్ ఒక మైలురాయిని చేరుకున్నాడు. టీ20 క్రికెట్ లో 13000 పరుగులు పూర్తి చేసిన అరుదైన లిస్ట్ లో చేరిపోయాడు. ఇప్పటివరకు 13 వేల క్లబ్ లో ఆరుగురు ఉండగా.. తాజాగా బట్లర్ ఈ మైల్ స్టోన్ చేరుకొని ఏడో ప్లేయర్ గా అవతరించాడు. గురువారం (జూలై 17) యార్క్‌షైర్‌తో జరిగిన వైటాలిటీ టీ20 బ్లాస్ట్ మ్యాచ్‌లో భాగంగా బట్లర్ ఈ ఘనతను అందుకున్నాడు. మాజీ ఇంగ్లాండ్ ఓపెనర్ ఓపెనర్ (13814) అలెక్స్ హేల్స్ తర్వాత ఈ మైలురాయిని చేరుకున్న రెండో ఆటగాడిగా బట్లర్ నిలిచాడు. ఓవరాల్ గా ఓవరాల్ గా ఈ లిస్ట్ లో వెస్టిండీస్ సిక్సుల వీరుడు క్రిస్ గేల్ (14,562) అగ్ర స్థానంలో ఉన్నాడు. కీరన్ పొలార్డ్ (13854), అలెక్స్ హేల్స్ (13,704), షోయబ్ మాలిక్ (13,571) వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు. విరాట్ కోహ్లీ టీ20 ఫార్మాట్ లో 397 ఇన్నింగ్స్ ల్లో 13,543 పరుగులు చేసి ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం టీ20 క్రికెట్‌లో 13000o పరుగులు చేసిన ఏకైక యాక్టివ్ క్రికెటర్ బట్లర్. 34 ఏళ్ల బట్లర్ ఈ ఏడాది తొమ్మిది యాభైకి పైగా స్కోర్లు సాధించాడు. ఇటీవలే ఐపీఎల్ లో అదరగొట్టి.. ప్రస్తుతం జరుగుతోన్న వైటాలిటీ టీ20 బ్లాస్ట్ లోనూ సత్తా చాటుతున్నాడు. బట్లర్ బ్యాటింగ్ తో యార్క్‌షైర్‌తో జరిగిన మ్యాచ్ లో లాంక్షైర్ 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన లాంక్షైర్, బట్లర్ హాఫ్ సెంచరీతో నిర్ణీత 20 ఓవర్లలో 174 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో యార్క్‌షైర్ 153 పరుగులకే పరిమితమైంది.



మినిమల్ ర్యాప్‌లో రుహానీ శర్మ తాజా ఫోటో వైరల్‌గా మారింది

# అప్పుడే ఆ భామలిద్దరి మధ్య కుమ్ములాట!







బోల్డ్ ఇన్ బ్లూమ్: జియా శంకర్ యొక్క ట్రాపికల్ చిక్ మూమెంట్

ఒకరి అవకాశాలు మరొకరు తన్నుకుపోవడం సహజం. హీరోయిన్ల మధ్య ఈ పోటీ కనిపిస్తుంటుంది. ఆ పోటీ ఇద్దరి మధ్య వేడి వాతావరణానికి దారి తీస్తుంటుంది. హీరోయిన్ల మధ్య ఈ వైరం అన్నది ప్రకృతి ధర్మం లాంటింది. అవకాశాల కోసం విరోధులైన నటీమణులు ఎంతో మంది ఉన్నారు. అప్పటి వరకూ స్నేహి తులుగా కొనసాగిన వారు? ఛాన్సుల దగ్గరకొచ్చే సరికి పోటీ వాతావరణం వస్తే నువ్వెంత అంటే నువ్వెంత అనుకునే పరిస్థితి తలెత్తుతుంది. తాజాగా అస్సాం-కేరళ బ్యూటీ మధ్య ఇలాంటి వివాదమే మొదలైనట్లు కనిపిస్తుంది.'డ్రాగన్' సినిమాతో అస్సాం బ్యూటీ కయాదు లోహర్ తెలుగింట ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. 'డ్రాగన్' హిట్ తో నటిగా బిజీ అయింది. ఒక్కసారిగా నాలుగు సినిమాలకు సైన్ చేసింది. అందులో మూడు తమిళ సినిమాలు కాగా, ఒక మలయాళ చిత్రం. తెలుగులో కూడా అమ్మడికి మంచి అవ కాశాలు వస్తున్నాయి. స్టార్ హీరోలతోనే ఛాన్సులందుకుంటుంది. కయాదు కంటే కాస్త సీనియర్ మమితా బైజు. ఇంత వరకూ ఒక్క తెలుగు సినిమా కూడా చేయలేదు. కానీ అమ్మడికి యువతలో మంచి ఫాలోయింగ్ ఉంది.కయాదు హాట్ బ్యూటీగా ఫేమస్ అయితే? మమితా క్యూట్ బ్యూటీగా వెలుగులోకి వచ్చింది. ఇద్దరికి తెలుగులో మంచి ఫాలోయింగ్ ఉంది. ఈనేపథ్యంలో భామా మణులిద్దరి మధ్య అవకాశాల కోసం పోటీ మొదలైనట్లు కనిపిస్తుంది.

కయాదు లోహార్ కు వచ్చిన అవకాశాలన్నింటిని మమితా బైజ్ లాగేసుకుంటుం దని కోలీవుడ్ లో వార్తలొస్తున్నాయి. శింబు హీరోగా నటించనున్న ఓ చిత్రంలో అవకాశం ముందుగా కయాదు లోహార్ కు వచ్చిందిట.

కానీ చివరి నిమిషంలో ఆ ఛాన్స్ మమితానే వరించిందిట. అలాగే ధనుష్ తో మరో సినిమా విషయంలో కూడా కయాదు కు ఇలాంటి పరిస్థితే ఎదురైందని సమాచారం. ఈ రెండు కూడా కయాదు చేతి వరకూ వచ్చిన అవకాశాలేనట. సైన్ చేయడం ఒక్కటే బ్యాలెన్స్ అనుకుంటోన్న సమయంలో మమితా బైజు లాగేసుకున్నట్లు వినిపిస్తుంది. దీంతో మమితాపై కయాదు రుసరుసలాడుతోందని కోలీవుడ్ లో ప్రచారం జరుగుతోంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com